


TELANGANA SHASANA SABHA TELTEL/2016/68867

# తెలంగాణ శాసనసభ

తెలుగు దినపత్రిక

Published from Hyderabad,Rangareddy,Nalgonda,Mahabubnagar, Khammam,

తెలంగాణ | సంపుటి : 02 | సంచిక : 132 | ఎడిటర్ : పోలగోని రాజేష్ | శుక్రవారం 18 అక్టోబర్ - 2024 | పేజీలు : 8 | వెల : 04/-

## కేటీఆర్, హరీశ్ రావు ఈటల మూడు నెలలు అక్కడ ఉంటే



2

# ప్రాజెక్టు రద్దు చేస్తాం

- ఆ నేతలు మూసీ పరీవాహక ప్రాంతంలో ఉండాలన్న సీఎం
- ఆ తర్వాత అక్కడి ప్రజల జీవితం బాగుందని చెప్పాలన్న రేవంత్ రెడ్డి
- ప్రాజెక్టుపై అనుమానాలు ఉంటే ఎల్లుండి లోగా పంపించాలని సూచన

**శాసనసభ / హైదరాబాద్ :** సీఎం రేవంత్ రెడ్డి నేడు సచివాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు.ఆయన మూసీ ప్రక్షాళన అంశంపై మాట్లాడారు.అలాగే హైడ్రా కూల్చివేతలపై స్పందించారు.మూసీ పరీవా హక ప్రాంతంలోని ప్రజలకు మంచి జీవితా న్ని ఇవ్వాలని తాము భావిస్తున్నామన్నారు. మూసీ ప్రాజెక్టుపై తన తప్పును నిరూపిం చేందుకు విపక్ష నేతలకు ఇదే మంచి అవకా శమన్నారు.బుల్డోజర్లు తమ మీద నుంచి పోనీయాలని పోటీ పడటం కాదు...కేటీఆర్, హరీశ్ రావు, ఈటల రాజేందర్ మూసీ పరీ వాహక ప్రాంతంలోనే మూడు నెలలు ఉండి...అక్కడి జీవితం బాగుందని చెప్పాల న్నారు.వాళ్లు అక్కడ ఉంటామని చెబితే అన్ని సౌకర్యాలు కల్పించాలని అధికారులకు ఆదే శాలు జారీ చేస్తా మన్నారు.వారు అక్కడ ఉంటే కనుక తాను వారి ఆరోపణలను ఖండించ కుండా...ప్రాజెక్టును రద్దు చేస్తాన ని సవాల్ చేశారు. అవసరమైతే తన సొంత ఆస్తి అమ్మి ప్రభుత్వానికి నష్టం లేకుండా చేస్తానన్నారు.

## ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్‌కార్పెట్ ఆహ్వానం: సీఎం చంద్రబాబు




**ఢిల్లీ / శాసనసభ :** పెట్టుబడి దారులకు ఆంధ్రప్రదేశ్ స్వర్గధామం అని సీఎం చంద్రబాబు పిలుపునిచ్చారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ స్వాగతించారు.ఏపీ ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతోందన్నారు. ప్రధాని మోదీ అధ్యక్షతన చండీగఢ్‌లో ఎన్డీయే సీఎంల కౌన్సిల్ సమావేశం జరిగింది. ఏపీ నుంచి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రులు జేపీ నడ్డా,అమిత్‌షా,రాజ్‌నాథ్‌సింగ్ ,మహారాష్ట్ర, గుజరాత్,మధ్యప్రదేశ్,గోవా,ఒడిశా,మణిపూర్, ఛత్తీస్‌గఢ్,సీఎంలు హాజరయ్యారు.ఈ సందర్భం గా చంద్రబాబు మాట్లాడుతూ..''ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార అనుకూల రాష్ట్రం. కొత్త పాలసీ ఫ్రేమ్‌వర్క్ పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందిం చాం.వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొం దించడమే లక్ష్యం.దేశంలోనే అత్యుత్తమ వ్యాపార అనుకూల వ్యవస్థను నిర్మిస్తున్నాం. అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పూర్తి బాధ్యత తీసుకుంటుందని హామీ ఇస్తున్నా. దేశంలో, ఏపీలో పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు.ఈ ఉత్తేజకర మైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి. వ్యాపార పరిధిలు,రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిది. ఏపీలో నూతన పెట్టుబడుల కోసం ఎదురుచూస్తున్నాం" అని సీఎం చంద్రబాబు తెలిపారు.

## కొండా సురేఖ నాకు స్ఫూర్తి.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంచలనం!

2



**శాసనసభ / హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం కొండా సురేఖ వ్యవహారం తీవ్ర చర్చకు కారణమవుతుంది. మొన్నటికి మొన్న కేటీఆర్ ను టార్గెట్ చేయబోయి అక్కినేని నాగార్జున కుటుంబం పైన సంచలన వ్యాఖ్యలు చేసి, నాగచైతన్య సమంత విడాకులకు కేటీఆర్ కారణమంటూ షాకింగ్ వ్యాఖ్యలు చేసిన కొండ సురేఖ రేపిన దుమారం ఇంకా కొనసాగుతూనే ఉంది.దీని తాలూకా పరువు నష్టం దావా కేసులను కొండా సురేఖ ఎదుర్కొంటోంది.

**వరుస వివాదాలలో కొండా సురేఖ**

ఇక ఇదే సమయంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి కొండా వర్గీయుల మధ్య చోటు చేసుకున్న ఫ్లెక్సీల వివాదం తర్వాత కూడా కొండా సురేఖ తన అనుచరులు కార్యకర్తల జోలికి వస్తే ఉక్కు పాదంతో తొక్కేస్తానని వ్యాఖ్యలు చేశారు. గీసుకొండ పోలీస్ స్టేషన్ కు వెళ్లి సీఐ సీట్లో కూర్చొని కొండ సురేఖ మరో వివాదానికి కారణమయ్యారు.

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఈటల రాజేందర్ కౌంటర్



2

- మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదన్న ఈటల
- మూసీని కాపాడుకోవడానికి తొలుత కెమికల్ నీళ్లు రాకుండా చూడాలని సూచన
- టెక్నాలజీని వాడి మంచినీటిగా మార్చాలని సూచన

## మోసం చేయడంలో రేవంత్ రెడ్డి ఘనుడు : మంద కృష్ణ మాదిగ

2




» ఎస్సీ వర్గీకరణ అమలులో ఎందుకు జాప్యం చేస్తున్నారో చెప్పాలని నిలదీత

» మాదిగ, ఉపకులాలు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని పిలుపు

» వర్గీకరణ విషయంలో ముందుంటామని చెప్పారని గుర్తు చేసిన మంద కృష్ణ

## పట్టాలు తప్పిన 8 బోగీలు

### లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం

మిగతా »»2లో



**శాసనసభ / హైదరాబాద్ :** దేశంలో వరుస రైలు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. ఇటీవల తమిళనాడులో జరిగిన రైలు ప్రమాద ఘటన మరువకముందే.. తాజాగా గురువారం అస్సాంలో మరో రైలు ప్రమాద ఘటన చోటు చేసుకుంది.అస్సాంలోని దిమా హసావో జిల్లాలో రైలు ప్రమాదం జరిగింది.

## ప్రశ్నించడం బంద్ అయితే.. తెలంగాణ మూగబోతది.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

**శాసనసభ / హైదరాబాద్ :** రేవంత్ రెడ్డి ఉడుత ఊపులకు భయపడే ప్రసక్తే లేదు.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించడం బంద్ అయితే.. సమాజం తరపున కొట్లాడడం బంద్ అయితే.. పేద ప్రజల తరపున మాట్లాడడం బంద్ అయితే తెలంగాణ మూగబోతది అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఎందుకంటే బీజేపోడు మాట్లాడడు. తెలంగాణన నాశనం చేసిన బీజేపోడు మెసలడు. బడే భాయ్



చోటే భాయ్ ఒక్కటే. పైననేమో జూమ్లా పీఎం.. ఇక్కడ్నేమో హౌలా సీఎం.. ఈయనకు ఏం తెల్వది..

మిగతా »»2లో

## న్యాయదేవతకు 'కళ్ల గంతలు' తొలగింపు..



మిగతా »»2లో

శాసనసభ
తెలుగు దినపత్రిక
శుక్రవారం 18 అక్టోబర్ - 2024

## కిషన్‌రెడ్డిపై అనుచిత వీడియోలు తొలగించాలి



**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** కేంద్ర బొగ్గు గనులశాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డిపై సోషల్ మీడియాలో అనుచిత పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని సైబర్ క్రైం పోలీసులను పార్టీ నాయకులు కోరారు. ఈ మేరకు గురువారం సైబర్ క్రైం డిప్యూటీ కమిషనర్ (డిటెక్టివ్ డిపార్టుమెంట్) శ్వేతకు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు, కార్యదర్శి డాక్టర్ ఎస్. ప్రకాశ్‌రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్ గౌడ్ తదితరులు వినతి పత్రం అందజేశారు.కొంతమంది వ్యక్తులు కిషన్‌రెడ్డి వ్యక్తిత్వాన్ని కించపరిచేలా పోస్టులు పెట్టారని వారు ఫిర్యాదు చేశారు. సంబంధిత తప్పుడు వీడియోలను తక్షణం తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వీడియో క్లిప్పింగ్‌లను డిప్యూటీ కమిషనర్‌కు అందజేశారు.

## మందు బాబులకు షాక్ - మద్యం ధరల పెంపు, బీరు ఎంతంటే..!!



**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** మందు బాబులకు షాక్ తగలనుంది. మద్యం ధరలు పెరగటం ఖాయంగా కనిపిస్తోంది. మద్యం ఆదాయం పెంచుకునేందుకు కసరత్తు జరుగుతోంది. మద్యం ధరలు పెంచాలని కొంత కాలంగా బ్రూవరీలు ప్రభుత్వం పైన ఒత్తిడి తెస్తున్నాయి.దాదాపుగా 15 శాతం వరకు ధరలు పెరగటం ఖాయమని సమాచారం. దీంతో బీర్ల ధరలు సైతం పెరగనున్నాయి. ఈ మేరకు వినియోగ దారుల పైన భారం పడేలా ప్రభుత్వం అధికారిక నిర్ణయానికి సిద్దం అవుతున్నట్లు సమాచారం.అమ్మకాలు ఆదాయం రాష్ట్రంలో 2 వేల 260 మద్యం దుకాణాలు, 1,171బార్లు, రెస్టారెంట్లు ఉన్నాయి. వీటితో పాటుగా పబ్బుల్లోనూ మద్యం అమ్మకాలు కొనసాగుతున్నాయి. సెప్టెంబర్ 30 వరకు 2 వేల 838 కోట్ల అమ్మకాలు జరగ్గా... అక్టోబర్ నెల ప్రారంభం నుంచి 11వ తేదీ వరకు రూ 1,100 కోట్ల మేర విలువైన బీర్ల ఉత్పత్తి కేంద్రాల (బ్రూవరీల)కు ప్రస్తుతం ప్రభుత్వం చెల్లిస్తున్న ధరలను 10-15శాతం మేర పెంచాలని.. తద్వారా మద్యం ధరలు పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం అయ్యాయి. తెలంగాణలోని 6 బ్రూవరీల్లో ఏటా 88 కోట్ల లీటర్ల బీరు ఉత్పత్తి జరుగుతోంది. 12 బీర్లు ఉండే ఒక కేసుకు బేవరేజెస్ కార్పొరేషన్ లైట్ బీర్లకు రూ.289, స్ట్రాంగ్ బీర్లకు రూ.313 చెల్లిస్తున్నది.తాజా ప్రతిపాదనలు మద్యం దుకాణాలు ఒక్కో కేసు రూ.1,800 చొప్పున అమ్ముకుంటున్నాయి. తయారీ కేంద్రాల వద్ద సుమారు రూ.24కి లభించే ఒక బీరు.. వినియోగదారులకు వచ్చేసరికి రూ.150 అవుతుంది. అయితే, బ్రూవరీల నుంచి వచ్చిన ప్రతిపాదనల పైన అధికారులు కసరత్తు చేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు అందించినట్లు తెలుస్తోంది. అయితే, గతంలోనూ ఇదే రకమైన ప్రచారం జరగ్గా, నాడు ప్రభుత్వం ఖండించింది. కానీ, ఇప్పుడు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మద్యం ఆదాయాన్ని అదనంగా మరో రూ.5,318 కోట్లకు పెరిగేలా ఆలోచన చేస్తున్నట్లు తెలుస్తోంది. దీని పైన ప్రభుత్వం అధికారికంగా తమ నిర్ణయం వెల్లడించాల్సి ఉంది.

## పోడు భూముల విషయంపై స్పందించిన మంత్రి సీతక్క



**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** పోడు భూముల విషయంలో అటవీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని మంత్రి సీతక్క సూచించారు. కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఆమె మాట్లాడుతూ... ఆదివాసీలకు ఆత్మగౌరవం, అస్తిత్వాన్ని కల్పించిన పోరాటయోధుడు కొమురం భీమ్ అన్నారు.ఆయన లేకపోతే తన ఉనికి లేదన్నారు. ఆయన పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామన్నారు.సమస్యల పరిష్కారానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. లక్షా అరవై వేల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇచ్చామన్నారు. పోడు భూముల విషయంలో అధికారులు అత్యుత్సాహం ప్రదర్శించవద్దని సూచించారు.గిరిజనులకు అన్ని విషయాల్లో అవగాహన కల్పించాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి త్వరలో జోడేఘాట్‌కు వస్తారన్నారు. అటవీ ప్రాంతంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.కులగణన జరుగుతోందని... అధికారులకు అందరూ సమాచారం ఇవ్వాలని సూచించారు. నాయక్ పోడు తెగలు మైదాన ప్రాంతాల్లో ఉన్నారని, కాబట్టి అధికారులు వాస్తవ నివేదికను తయారు చేయాలని సూచించారు. ఆదివాసీ చట్టాలను తీసుకు వచ్చిన ఘనత కాంగ్రెస్‌దే అన్నారు. సమస్యల పరిష్కారానికి శాంతియుతంగా ముందుకు వెళతామన్నారు

( మొదటి పేజీ తరువాయి )

## న్యాయదేవతకు 'కళ్ల గంతలు' తొలగింపు.. చారిత్రాత్మక ఘట్టం

బ్రిటీష్ కాలం నాటి పేర్లు, గుర్తుల సవరణల నేపథ్యంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. కోర్టులు, లీగల్ ఛాంబర్లు, సినిమాలలో కళ్లకు గంతలు కట్టి కనిపించే 'న్యాయ దేవత' విగ్రహం రూపు మారింది. కళ్ల గంతలను సుప్రీంకోర్ట్ తొలగించింది. అంతేకాదు న్యాయ దేవత ఒక చేతిలో ఉండే ఖడ్గం స్థానంలో రాజ్యాంగ ప్రతిని ఉంచింది. బ్రిటీష్ కాలం నాటి దుస్తుల స్థానంలో చీరకట్టుతో విగ్రహాన్ని రూపొందించారు. ఈ మేరకు కొత్త విగ్రహాన్ని సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల లైబ్రరీలో ఏర్పాటు చేశారు.భారతీయ న్యాయవ్యవస్థ చిహ్నానికి కొత్త రూపును తీసుకురావడమే లక్ష్యంగా ఈ కీలక మార్పులు జరిగాయి. తద్వారా 'చట్టం ఇకపై గుడ్డిది కాదు' అని సుప్రీంకోర్ట్ స్పష్టమైన సందేశం ఇచ్చినట్టు అయింది. ఈ మార్పులు తీసుకొచ్చేందుకు ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ చొరవ చూపించారు. మార్పుల అవసరాన్ని ఆయన గుర్తుచేశారు. కాగా మునుపటి న్యాయ దేవత విగ్రహం ఒక చేతిలో శిక్షకు చిహ్నంగా ఖడ్గం ఉండేది. దాని స్థానంలో అందరికీ సమానత్వాన్ని అందించే రాజ్యాంగాన్ని ఉంచారు. వలస వారసత్వాన్ని అధిగమించి ముందుకు వెళ్లాల్సిన తరుణం ఇదని సీజెఐ డీవై చంద్రచూడ్ భావించారని సుప్రీంకోర్ట్ వర్గాలు చెబుతున్నాయి. "చట్టం గుడ్డిది కాదు. అందరినీ సమానంగా చూస్తుంది" అని ఆయన అన్నారని సమాచారం. అందుకే న్యాయ దేవత కొత్త రూపంలో ఈ సూత్రం ప్రతిబింబించేలా చూసుకున్నారు.

## బీఆర్ఎస్‌కు తొలిసారి గడ్డు పరిస్థితి: రేవంత్ వ్యాఖ్యలపై కేటీఆర్ ఏమన్నారంటే?



**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** బీఆర్ఎస్ పార్టీ అంటే కేసీఆర్‌దో, కేటీఆర్‌దో కాదని.. ఇది తెలంగాణ ప్రజల గొంతుక అని అన్నారు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. స్వీయ రాజకీయ అస్తిత్వమే తెలంగాణకు శ్రీరామరక్ష అని అన్నారు.కేసీఆర్ నాయకత్వం, గులాబీ జెండానే తెలంగాణకు రక్షణ అని వ్యాఖ్యానించారు. తెలంగాణ భవన్‌లో గురువారం ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. కాంగ్రెస్, బీజేపీలతో జాగ్రత్తగా ఉండాలన్నారు కేటీఆర్. పార్టీ పెట్టిన తర్వాత తొలిసారి గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటున్నామని చెప్పారు. అనేకమంది విద్యార్థులను బీఆర్ఎస్ నాయకులుగా చేసిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి పదవిని కాపాడుకునే పనిలో ఉన్నారన్నారు. అన్ని వర్గాలను కాంగ్రెస్ మోసం చేస్తోందన్నారు. పోరాటాలు మనకు కొత్తకాదని కేటీఆర్ వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో ఏ సమస్య వచ్చినా ప్రజలు తెలంగాణ భవన్‌కు వస్తున్నారు. 12 వేల మంది ఆశా వర్కర్లతో పెద్ద సభ నిర్వహిస్తామన్నారు. కేసీఆర్ ఇచ్చిన జీవో 55ను రద్దు చేసి జీవో 29ను తెచ్చారన్నారు. జీవో 29 వలన ఎస్సీ, ఎస్టీ, బీసీలకు అన్యాయం జరుగుతోందన్నారు. నవంబర్ 5న జరగనున్న ఆటో డ్రైవర్ల ధర్నాకు మద్దతు ఇస్తామన్నారు. కాంగ్రెస్ పాలనలో బాధపడని వారు లేరన్నారు.32 జిల్లాల్లో పార్టీ ఆఫీసులు ఉన్నాయి. ప్రతి జిల్లాలో బీఆర్ఎస్వీ సమావేశాలు జరగాలి. ఎక్కడికక్కడ సోషల్ మీడియాలో క్రియాశీలక పాత్ర పోషించాలి. కేసులకు భయపడొద్దు.. లీగల్ సెల్‌ను బలోపేతం చేస్తున్నామన్నారు. విద్యార్థి నాయకులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం. బీఆర్ఎస్వీ లేని కాలేజీ ఉండొద్దు. విద్యార్థి నాయకులకు రాజకీయంగా అవకాశాలు ఇస్తాం. మున్సిపల్ చైర్మన్లు, జడ్పీ చైర్మన్లు ఇతర పదవుల్లో అవకాశాలు కల్పిస్తామని కేటీఆర్ భరోసా ఇచ్చారు.రేవంత్ వ్యాఖ్యలపై స్పందించిన కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన మీడియా సమావేశంలో బీఆర్ఎస్ నేతలపై చేసిన విమర్శలపై కేటీఆర్ స్పందించారు. మూసీపై శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు తెలంగాణ భవన్‌లో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తానని తెలిపారు. మూసీపై బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పనులు, మూసీ పునరుజ్జీవనం కోసం చేసిన ప్రయత్నాలు, ప్రణాళికలు వివరిస్తామని కేటీఆర్ చెప్పారు. మూసీ నది ప్రక్షాళనపై రేవంత్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నేతలు కేసీఆర్, కేటీఆర్, హరీశ్ రావుపై తీవ్ర విమర్శలు చేసిన విషయం తెలిసిందే.

## 23న తెలంగాణ కేబినెట్ భేటీ: కీలక అంశాలపై చర్చ



**శాసనసభ / హైదరాబాద్ ప్రతినిధి :** తెలంగాణ కేబినెట్ భేటీకి ముహూర్తం ఖరారైంది. అక్టోబర్ 23న రాష్ట్ర సచివాలయంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన మంత్రవర్గం భేటీ కానుంది. 23న సాయంత్రం 4 గంటలకు ఈ సమావేశం జరగనుంది.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన హైడ్రా చట్టబద్ధంగా మారడం, హైడ్రా ఏర్పాటును హైకోర్టు సమర్థించడం వంటి అంశాలపై చర్చ జరగనున్నట్లు సమాచారం.అంతేగాక, మూసీ నది ప్రక్షాళన, రైతు భరోసా విధి విధానాలు, శీతాకాల అసెంబ్లీ సమావేశాల నిర్వహణ వంటి అంశాలపై కేబినెట్ డిస్కస్ చేయనున్నట్లు తెలిసింది. అధికారంలోకి వస్తే రైతులకు పెట్టుబడి సాయం కింద సంవత్సరానికి ఒక ఎకరానికి రూ. 15 వేలు అందిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిన విషయం తెలిసిందే.రైతు భరోసా మార్గదర్శకాలు రూపొందించేందుకు ప్రభుత్వం కేబినెట్ సబ్ కమిటీ చేసింది. వివిధ వర్గాలతో చర్చలు జరిపిన కేబినెట్ సబ్ కమిటీ.. రైతు భరోసా గైడ్ లైన్స్ ఫైనల్ చేసినట్లు తెలుస్తోంది. దీనిపైనా కేబినెట్ భేటీలో చర్చించే అవకాశం ఉంది. త్వరలోనే రైతు భరోసా పథకం అమలు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటించిన విషయం తెలిసిందే.తెలంగాణ ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా బాలకిష్టారెడ్డి తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి నూతన ఛైర్మన్‌గా ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి నియమితులయ్యారు. ప్రస్తుతం ఛైర్మన్‌గా ప్రొఫెసర్ లింబాద్రి కొనసాగుతుండగా.. ఆయన స్థానంలో నల్సార్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ గా సుదీర్ఘ కాలం పనిచేసి, ప్రస్తుతం మహీంద్ర యూనివర్సిటీ లా స్కూల్ డీన్‌గా వ్యవహరిస్తున్న బాలకిష్టారెడ్డిని ప్రభుత్వం తాజాగా నియమించింది.విద్యామండలి వైస్ ఛైర్మన్‌గా ఉన్న వెంకటరమణ స్థానంలో ఉస్మానియా యూనివర్సిటీ ఆర్థిక శాస్త్ర విభాగం నుంచి ఇటీవలే పదవీ విరమణ పొందిన ప్రొఫెసర్ ఇటిక్యాల పురుషోత్తంను కొత్తగా నియమించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆమోదంతో విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం బుధవారం వారి నియామకానికి సంబంధించిన ఉత్తర్వులు జారీ చేశారు.

( మొదటి పేజీ తరువాయి )

## పట్టాలు తప్పిన 8 బోగీలు లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ప్రమాదం

లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పింది. అగర్తాలా నుంచి ముంబైకి బయల్దేరిన ఈ రైలు ఇంజిన్‌తో పాటు ఎనిమిది బోగీలు పట్టాలు తప్పాయి.అస్సాంలోని దిబలోంగ్ స్టేషన్ వద్ద ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాద ఘటనలో ప్రయాణికులు ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని రైల్వే అధికారులు తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3.55 గంటలకు జరిగిన ఈ రైలు ప్రమాదానికి కారణాలు ఇంకా తెలియరాలేదని అధికారులు చెప్పారు. పవర్ కార్, ఇంజిన్ తోపాటు ఎనిమిది కోచ్‌లు పట్టాలు తప్పాయని తెలిపారు.ఈ ఘటనపై సమాచారం అందిన వెంటనే సహాయక బృందాలు రంగంలోకి దిగాయి. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది, రైల్వే అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు.కాగా, ఈ రైలు ప్రమాద ఘటనతో లుమ్‌డింగ్ - బాదర్‌పూర్ సింగిల్ లైన్ హిల్ సెక్షన్ లో రైళ్ల రాకపోకలు నిలిపివేసినట్లు రైలు అధికారులు తెలిపారు. ఇటీవల వరుసగా రైలు ప్రమాదాలు చోటు చేసుకోవడం పట్ల ప్రయాణికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## మోసం చేయడంలో రేవంత్ రెడ్డి ఘనుడు: మంద కృష్ణ మాదిగ

మాదిగలను నమ్మించి నమ్మక ద్రోహానికి పాల్పడ్డ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి సర్కార్‌పై మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాల్సింది మాదిగ, ఉపకులాలకు పిలుపునిస్తున్నామని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తెలిపారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో మందకృష్ణ మీడియాతో మాట్లాడారు.ఈ ఏడాది ఆగస్టు 1వ తేదీన నిండు శాసనసభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తొలుత దేశంలో తెలంగాణ రాష్ట్రం అమలు చేస్తదని హామీ ఇచ్చారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుందన్నారు.ఆ హామీని నిలబెట్టుకోలేదు.ఎస్సీ రిజర్వేషన్ల అమల్లో పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలు ముందు వసరులో ఉన్నాయని మందకృష్ణ తెలిపారు.ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామన్న రేవంత్ మాటలకు విలువ లేకుండా పోయింది. తేనే పూసిన కత్తిలా ఆయన మాటలు ఉంటాయి.ప్రజలను నమ్మించడంలో ఘనుడే.. మోసం చేయడంలో అంతకంటే ఘనుడు.మాదిగల పట్ల ఆయన మాటలు తేనే పూసినట్టు ఉంటాయి.కానీ అవి మాకు తీపిని అందించవు.మాకు చేదుగానే,మోసంగానే ఉంటాయని మంద కృష్ణ తెలిపారు.పరీక్షల నిర్వహణ కానీ అన్ని నోటిఫికేషన్లలో ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని రేవంత్ రెడ్డి శాసనసభా వేదికగా చెప్పాడు. దీన్ని కూడా ఆయన విస్మరించాడు. ఇవాళ మాదిగల పొట్ట కొట్టింది రేవంత్ ప్రభుత్వం. 11 వేలకు పైగా ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేసి అక్టోబర్ 9న ఎల్బీ స్టేడియంలో నియామక పత్రాలు అందించారు. ఆగస్టు 1న ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా తీర్పు వచ్చింది. అయితే అంతకుముందున్న నోటిఫికేషన్లకు కూడా వర్గీకరణ అమలు చేస్తామన్న రేవంత్..అది అమలు చేయకుండానే నియామక పత్రాలు అందజేశారు. ఇంది మాదిగ బిడ్డల పొట్ట కొట్టినట్టు కాదా..? అని రేవంత్ రెడ్డిని మందకృష్ణ మాదిగ నిలదీశారు.

( మొదటి పేజీ తరువాయి )

## రేవంత్ రెడ్డి వ్యాఖ్యలకు ఈటల రాజేందర్ కౌంటర్

మూసీ పరీవాహక ప్రాంతంలో మూడు నెలల పాటు ఉండాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తనకు విసిరిన సవాల్‌పై బీజేపీ నేత, మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ స్పందించారు. ఓ మీడియా ఛానల్‌తో మాట్లాడుతూ... మూసీ ప్రక్షాళనను తాము తప్పుబట్టడం లేదన్నారు. అయితే మూసీని సంరక్షించుకోవాలంటే మొదట కెమికల్ నీళ్లు రాకుండా చూసుకోవాలని సూచించారు.టెక్నాలజీని వాడి మూసీ నీటిని మంచినీటిగా మార్చాలన్నారు.అదే సమయంలో మూసీ సుందరీకరణకు, పరీవాహక ప్రాంతంలో ఇళ్ల కూల్చివేతకు సంబంధం ఏమిటో చెప్పాలని నిలదీశారు. మురికినీటి సమస్యకు పరిష్కారం చూపిస్తే ఇళ్లు కూల్చే పరిస్థితి రాదన్నారు. అయినా సమయానికి ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని ఈ ప్రభుత్వం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసి మూసీని అభివృద్ధి చేస్తుందా? అని మండిపడ్డారు.గొప్ప మార్పు జరగాలంటే సాహసం చేయాలి: రేవంత్ రెడ్డి గొప్ప మార్పు జరగాలంటే ఉక్కు సంకల్పంతో కూడిన సాహసం చేయాలని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ట్వీట్ చేశారు. ఈ మేరకు మూసీకి సంబంధించిన ఓ వీడియోను జత చేశారు. దశాబ్దాలుగా మూసీ గర్భంలో... జీవచ్ఛవాలుగా బతుకుతున్న... పేదల బతుకులు మార్చే సంకల్పం తనది అని పేర్కొన్నారు.మూసీ సాగునీరుగా పారి... విషమే పంటలుగా మారి... నల్గొండ ప్రజల ఆరోగ్యాన్ని కబళిస్తున్న గరళ కూపాన్ని ప్రక్షాళన చేయాలన్న పట్టుదల తనది అని స్పష్టం చేశారు. హైదరాబాద్ చారిత్రక వైభవానికి... ఆనవాలుగా మిగిలిన మూసీని పునరుజ్జీవిపం చేసే లక్ష్యంతో పని చేస్తున్నానని తెలిపారు. విశ్వ నగరంగా ఎదుగుతోన్న మన హైదరాబాద్ నగర ఆర్థిక, పర్యాటక, వాణిజ్య రంగాల ఆయువు పట్టుగా మూసీని మార్చే బాధ్యత తనదే అని ఉద్ఘాటించారు. ఎన్ని దుష్టశక్తులు అడ్డు వచ్చినా... ఈ సంకల్పం చెరిగిపోదు... ఈ లక్ష్యం చెదిరిపోదని స్పష్టం చేశారు.

## ప్రశ్నించడం బంద్ అయితే..తెలంగాణ మూగబోతది.. కేటీఆర్ కీలక వ్యాఖ్యలు

ఆగమాగం అవుతున్నాడని కేటీఆర్ మండిపడ్డారు.తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్వీ సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.రాష్ట్రంలో మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు దోచుకోవడంలో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఓ బిల్డర్ తనకు వద్దకు వచ్చి.. హైదరాబాద్‌లో అతిపెద్ద బిల్డింగ్ కట్టాను.. కానీ 8 ఏండ్లలో మున్సిపల్ మంత్రిగా ఉన్న మిమ్మల్ని కలిసే అవసరం రాలేదు. కానీ ఇప్పుడు మొదటిసారి కలుస్తున్నాను. అప్పుడు కేసీఆర్ భయంతో అధికారులు పని చేసేవారు.. మంత్రులను కలిసే పరిస్థితి రాలేదు. కానీ ఇప్పుడు కరెంట్ కనెక్షన్ కోసం ఫోన్ చేసినందుకు రూ. 25 లక్షలు తీసుకున్నారట. ఈ విషయాన్ని సదరు బిల్డర్ చెప్పి బాధపడినట్లు కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్ నేతలు అందినకాడికి దోచుకుంటున్నారని కేటీఆర్ మండిపడ్డారు.గత పది నెలల్లో అత్యంత కష్టకాలాన్ని ఎదుర్కొన్నాం. ఎవరూ ఊహించని విధంగా అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయాం. ప్రతిపక్షంలో కూర్చుంటామని ఊహించలేదు. డిసెంబర్ 7న కేసీఆర్‌కు ప్రమాదం జరగడం.. మూడు నెలల పాటు ఇబ్బందికి గురయ్యారు.ఓ పది మంది ఎమ్మెల్యేలు ప్రలోభాలతో దొంగల్లో కలిసిపోయారు. మన ఆడబిడ్డ కవితమ్మను ఐదున్నర నెలలు జైల్లో పెట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో కొట్లాడినం, పోరాడినం కానీ ఎవరికీ లొంగలేదు. పార్లమెంట్ ఎన్నికల్లో ఊహించిన దానికి భిన్నంగా ఫలితాలు వచ్చాయి. ఇవాళ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. కేసీఆర్ సీఎంగా ఉంటే రైతుబంధు, బతుకమ్మ చీరలు వస్తుండే అని అనుకుంటున్నారు. కులమతాలకు అతీతంగా కేసీఆర్‌ను తలచుకుంటున్నారని కేటీఆర్ తెలిపారు.

## కేటీఆర్, హరీశ్ రావు ఈటల మూడు నెలలు అక్కడ ఉంటే ప్రాజెక్టు రద్దు చేస్తాం: రేవంత్ రెడ్డి సవాల్

అనుమానాలు ఉంటే ఎల్లుండి లోగా ఇవ్వండి మూసీ ప్రక్షాళనపై ఏమైనా అనుమానాలు ఉంటే శనివారం లోగా తమకు పంపించాలని సూచించారు. మజ్లిస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు తాను ఈ మేరకు విజ్ఞప్తి చేస్తున్నానని... మూసీపై అనుమానాలు ఉంటే ఎల్లుండి లోగా పంపించాలన్నారు. సమాధానం చెప్పాకే ముందుకు వెళతామన్నారు.రాడార్ వ్యవస్థపై స్పందించిన రేవంత్ రెడ్డి వికారాబాద్ జిల్లాలో రాడార్ కేంద్రం ఏర్పాటుపై బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడాన్ని సీఎం రేవంత్ రెడ్డి తప్పుబట్టారు. దేశ భద్రతను రాజకీయాలతో ముడి పెట్టవద్దని సూచించారు. కొన్ని విషయాలను దేశభద్రత కోణంలో చూడాలని కోరారు. దేశభక్తి లేనివాడు కసబ్ కంటే హీనుడు అని మండిపడ్డారు. కేటీఆర్ కసబ్‌లా మారుతామంటే తమకు వచ్చే ఇబ్బందేమీ లేదన్నారు.

## కొండా సురేఖ నాకు స్ఫూర్తి.. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సంచలనం!

**కొండా సురేఖపై ఎమ్మెల్యేల ఫిర్యాదు**

తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొండా సురేఖని వ్యతిరేకిస్తున్న ఎమ్మెల్యేలు అధిష్టానానికి కొండా సురేఖ తీరుపైన ఫిర్యాదు చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు చెందిన ఆరుగురు ఎమ్మెల్యేలు మంత్రి కొండ సురేఖ తీరుపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. తమ నియోజక వర్గాలలో కొండా దంపతుల జోక్యం ఎక్కువైందని కొండా సురేఖ పైన ఇప్పటికే పార్టీ ఇన్చార్జి దీపాదాస్ మున్షీకి, పిసిసి చీఫ్ మహేష్ గౌడ్ కు ఫిర్యాదు చేశారు.

**సురేఖను మెచ్చుకున్న ఎమ్మెల్యే**

కొండా సురేఖని మంత్రివర్గం నుంచి తప్పించాలన్న డిమాండ్ కూడా ఆయా ఎమ్మెల్యేలు వినిపిస్తున్నారు. ఇక ఇలాంటి సమయంలో కొండా సురేఖ విషయంలో చాలా సానుకూలంగా స్పందించారు ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలలో ఒకరైన పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి. ప్రస్తుతం ఆమె కొండా సురేఖకు మద్దతుగా ట్వీట్ చేయడం సంచలనంగా మారింది. కొండా సురేఖపైన ఆసక్తికర పోస్టు పెట్టిన యశస్విని రెడ్డి కొండ సురేఖ ప్రజలకోసం నిలబడే వ్యక్తింటూ ప్రశంసలజల్లు కురిపించారు.

**కొండా సురేఖ స్ఫూర్తి అన్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**

హన్మకొండలోని ఒక ప్రైవేటు ఫంక్షన్ లో తాను కొండ సురేఖని కలిశానని ఆమె ఒక డైనమిక్ లీడర్ అంటూ కొనియాడారు. ప్రజల కోసం విశ్రాంతి లేకుండా పనిచేసి, అభివృద్ధికి బాటలు వేసే నాయకురాలని పేర్కొన్నారు. తన వంటి వారికి కొండ సురేఖ స్ఫూర్తి అంటూ ట్వీట్ చేశారు. ఇక కొండా సురేఖ పైన ఉమ్మడి వరంగల్ జిల్లాలో మెజారిటీ ఎమ్మెల్యేలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్న వేళ యశస్విని రెడ్డి మద్దతుగా నిలబడడం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఆసక్తికర చర్చకు కారణంగా మారింది .

# మావోయిస్టు అగ్రనేత సుజాతక్క అరెస్టు?



శాసనసభ /హైదరాబాద్ : మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యురాలు సుజాతక్క ప్రస్తుతం ఎక్కడ ఉన్నారనే అంశం మిస్టరీగా మారింది. సుజాతక్కను రెండు రోజుల క్రితం తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. 43 ఏళ్లుగా అజ్ఞాతంలో ఉన్న సుజాతక్క అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రికి వెళుతుండగా పోలీసులు పట్టుకున్నారని అంటున్నారు. దీనిపై అటు పోలీసులు ఇటు మావోయిస్టుల నుంచి ఎలాంటి ప్రకటన లేదు. జోగుళాంబ గద్వాల జిల్లా గట్టు మండలం పెంచికలపాడుకు చెందిన పటేల్ తిమ్మారెడ్డి, వెంకమ్మల రెండో సంతానమైన పద్మ అలియాస్ కల్పన, సుజాత, మైనా.. చదువుకునే రోజుల్లోనే మావోయిస్టు భావజాలంతో పనిచేస్తున్న పటేల్ సుధాకర్‌రెడ్డి ప్రభావంతో అడవిబాట పట్టారు. తెల్కపల్లి దళంలో సభ్యురాలిగా చేరి.. ప్రస్తుతం కేంద్ర కమిటీ సభ్యురాలిగా సౌత్ బస్తర్ కేంద్రంగా పని చేస్తున్నారు. మావోయిస్టులు ఆమెను పెద్ద దిక్కుగా భావిస్తారు. నేటికీ ఆమె అడుగు జాడల్లో ఉద్యమాన్ని కొనసాగిస్తున్నారు. సుజాత ఉద్యమంలో ఉన్నప్పుడే మావోయిస్టు అగ్రనేత మల్లోజుల కోటేశ్వర్‌రావును 1987లో వివాహం చేసుకున్నారు. పశ్చిమ బెంగాల్ జార్‌గ్రామ్‌లోని బురిషోల్‌లో 2011లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో కిషన్‌జీ మరణించారు. అప్పట్నించి పోలీసులు సుజాత కోసం గాలిస్తున్నారు. ఆమెపై ప్రభుత్వం రూ.కోటి రివార్డు కూడా ప్రకటించింది. సుజాత వయస్సు ప్రస్తుత 67 ఏళ్లు కాగా కొంతకాలంగా ఆమె అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలిసింది. ప్రస్తుతం నడవలేని స్థితిలో ఉండగా, ఆమెకు వైద్యం చేయించేందుకు దండకారణ్యం నుంచి హైదరాబాద్ తరలిస్తుండగా భద్రాద్రి జిల్లా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అనారోగ్యంతో ఆమే లొంగిపోయారని ప్రచారం కూడా జరుగుతోంది. ఆమె లొంగుబాటుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీఐగా పని చేస్తున్న ఓ పోలీసు అధికారి కీలకపాత్ర పోషించారని అంటున్నారు. పోలీసులు లేదా మావోయిస్టులు స్పందిస్తే కానీ సుజాతక్క అంశంపై స్పష్టత రాదు.

# మూసీ ప్రక్షాళన వెనుక మరో కోణం హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్



శాసనసభ /హైదరాబాద్ : హైదరాబాద్‌లో మూసీనది ప్రక్షాళన వెనుక మరో కోణం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం వేరే ప్రయత్నాలు సాగిస్తోందని, అది సందర్భం వచ్చినప్పుడు బయటపెడతామని బీజేపీ జాతీయ కార్యవర్గసభ్యుడు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనాలోచిత నిర్ణయాలతో రియల్ ఎస్టేట్‌తో పాటు ఇతర వ్యాపారాలు దెబ్బతింటున్నాయని ధ్వజమెత్తారు. హైదరాబాద్‌లో హైడ్రాతో అందరు భయపడుతున్నారని, హైదరాబాదులో పెట్టుబడులు పెట్టేందుకు జంకుతున్నారని అన్నారు. ఖమ్మంలోని పాతఖానాపురంలో ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని గురువారం ఈటల ఆవిష్కరించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలవుతున్నా మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం తప్ప ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన ఏ హామీ సక్రమంగా అమలు కావడంలేదని విమర్శించారు. ఆరు గ్యారంటీలంటూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందని విమర్శించారు. రాష్ట్రంలో అసలు ఎంతమంది రైతులకు రుణమాఫీ అయింది? అసలు రైతుబంధు ఇస్తారా ? లేదా అనే విషయాల్లో స్పష్టత లేదన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలతో దెబ్బతిన్న రైతులకు, ఇళ్లు మునిగి ఆస్తి నష్టపోయిన కుటుంబాలకు సైతం ఇప్పటి వరకు వరద సాయం చాలామందికి అందలేదన్నారు. రాష్ట్రంలో వరద నష్టానికి కేంద్రం నుంచి సహాయం అందించడం లేదని కాంగ్రెస్ మంత్రులు చేస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. సికింద్రాబాద్‌లోని ముత్యాలమ్మ విగ్రహాన్ని కూల్చిన దుష్ట శక్తులను ప్రభుత్వం శిక్షించాలని ఈటల డిమాండ్ చేశారు.

# నకిలీ పురుగుమందులు స్వాధీనం



శాసనసభ / మిర్యాలగూడ అర్బన, అక్టోబరు 17 : నకిలీ పురుగుమందులతో రైతులను దగా చేస్తున్న వ్యవహారంపై అధికారులు స్పందించారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ డివిజన పరిధిలో గుట్టుగా సాగిపోతున్న నకిలీ ఫర్టిలైజర్స్ దందాను 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చింది. దీనిపై వ్యవసాయశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. దీంతో గురువారం జిల్లా వ్యవసాయాధికారి శ్రవణ్‌కుమార్ మిర్యాలగూడ ఏడీఏ దేవ్‌సింగ్‌తో కలిసి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మిర్యాలగూడ పట్టణంలోని ఏచూరి శ్రీనివాసరావు ఫర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్‌లో జరిపిన తనిఖీలో సింజెంటా కంపెనీ పేరు కలిగిన రూ. 53వేల విలువైన నకిలీ చెస్, పురుగుమందులను గుర్తిం చి సీజ్ చేసినట్లు డీఏవో తెలిపారు. మిర్యాలగూడలో పట్టుబడ్డ నకిలీమందులపై ఆరాతీయగా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామానికి చెందిన డీలర్ సజ్జల రాజిరెడ్డి సరఫరా చేసినట్లు గుర్తించామన్నారు. మిర్యాలగూడ కు చెందిన రాజశేఖర్‌రెడ్డి, రమేషబాబు అనే వ్యాపారులు ఇచ్చిన సమాచా రం మేరకు వీర్లపాలెం గ్రామంలోని ఆగ్రోసరైతు సేవా కేంద్రంలో తనిఖీలు జరపగా సుమారు రూ. 1.50లక్షల విలువైన నకిలీ చెస్‌మందు డబ్బాలు లభ్యమైనట్లు అధికారులు తెలిపారు. పట్టుబడ్డ మందులను స్వాధీనం చేసుకుని షాప్‌ను సీజ్‌చేసి, డీలరు రాజిరెడ్డి లైసెన్స రద్దు చేసినట్లు జేడీఏ తెలిపారు. అదేవిధంగా మిర్యాలగూడకు చెందిన ఏచూరి శ్రీనివాసరావు, రాజశేఖర్‌రెడ్డి అనే డీలర్ల లైసెన్సలను కూడా అధికారులు రద్దుచేశారు. అయితే నకిలీ చెస్‌మందును గుంటూరు జిల్లా నుంచి సరఫరా చేస్తున్న ధనావత రమేష్, గుట్టుగా విక్రయిస్తున్న డీలరు రాజిరెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ వాడపల్లిపోలీసులకు ఫిర్యాదుచేసినట్లు జేడీఏ తెలిపారు. తనిఖీలో ఏవోలు డీ సైదానాయక్, సరిత పాల్గొన్నారు.

# తెలంగాణ గ్రూప్ I పరీక్షతో ముందుకు సాగాలని ఆశావహుల నిరసన కొనసాగుతోంది

శాసనసభ /హైదరాబాద్ : తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నిర్వహించనున్న గ్రూప్-1 మెయిన్ పరీక్షను తెలంగాణ ప్రభుత్వం ముందుకు తీసుకువెళుతోంది, అయితే, ప్రిపరేషన్‌కు తక్కువ సమయం ఉందని మరియు సవరించాలని డిమాండ్ చేస్తూ తమను వాయిదా వేయాలని కోరుతూ ఆశావాదులు రెండవ రోజు తమ నిరసనను కొనసాగించారు. రిజర్వేషన్ విధానాన్ని సవరించిన ప్రభుత్వ ఉత్తర్వు (GO) గ్రూప్-1 మెయిన్ పరీక్షను రీషెడ్యూల్ చేయాలని డిమాండ్ చేస్తూ గురువారం హైదరాబాద్‌లోని గాంధీ నగర్ పార్క్ వద్ద నిరసన ప్రదర్శన నిర్వహించారు. పరీక్షను వాయిదా వేయడంలో ప్రభుత్వం విఫలమైతే నిరాహార దీక్షకు దిగుతామని బెదిరించిన ఆందోళనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పరీక్షను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం రాత్రి అశోక్ నగర్‌లో నిరసన తెలిపారు. ప్రభుత్వాన్ని సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్లపై హైకోర్టు నిర్ణయం తీసుకునే వరకు ప్రభుత్వం పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ, కోచింగ్ సెంటర్‌ల హాస్టల్ గదులు, తరగతి గదుల నుంచి డజన్ల కొద్దీ విద్యార్థులు నిరసన ప్రదర్శన చేపట్టారు. ఆర్డర్ 29. నిరసనకారులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అశోక్ నగర్‌లో మరిన్ని నిరసనలు జరగకుండా పోలీసులు భద్రతను పెంచారు. ఆ ప్రాంతంలో పెద్ద సంఖ్యలో పోలీసులను మోహరించారు. కొందరు ఆశావహులు గురువారం భారత రాష్ట్ర సమితి (బీఆర్‌ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కె. టి.రామారావును కలిసి తమ నిరసనకు మద్దతు కోరారు. రాష్ట్ర కాంగ్రెస్ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌ను కలిసేందుకు కాంగ్రెస్ ప్రధాన కార్యాలయం గాంధీభవన్‌కు చేరుకున్న అభ్యర్థుల బృందం. పరీక్షల ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. TGSPSC చైర్మన్ మహేందర్ రెడ్డి మరియు సభ్యులు, కార్యదర్శి ఇ. నవీన్ నికోలస్, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్, హైదరాబాద్, రంగారెడ్డి మరియు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు మరియు ఇతర వీడియో కాన్ఫరెన్స్‌లో



అధికారులు పాల్గొన్నారు. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల్లోని 46 కేంద్రాల్లో మొత్తం 31,383 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. ఎలాంటి అవకతవకలు లేదా అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పరీక్షా కేంద్రాల చుట్టూ అవసరమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షకు 563 పోస్టుల భర్తీకి నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షకు హాజరైన సుమారు 3.02 లక్షల మందిలో మొత్తం 31,382 మంది అభ్యర్థులు అర్హత సాధించారు. వివిధ విభాగాల్లో చురుకుగా, పరీక్షల నిర్వహణ కూడా సవాలుగా ఉంది మరియు ఈ సందర్భంలో, ఎలాంటి అపోహలు మరియు పుకార్లు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. గ్రూప్ 1 నిర్వహించే అన్ని పరీక్షా కేంద్రాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేశామని, పరీక్షలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నామని డీజీపీ జితేందర్ తెలిపారు. పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తున్న అభ్యర్థులు GO 29 ప్రిలిమ్స్ జాబితాను తలక్రిందులుగా మారుస్తుందని వాదించారు. జీఓను సవాల్ చేస్తూ దాదాపు 22 కేసులు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నాయి. %+ూ% రిజర్వేషన్ విధానాన్ని సవరించిందని మరియు ఇది రిజర్వ్‌డ్ కేటగిరీల అభ్యర్థుల అవకాశాలను పరిమితం చేస్తుందని వారు అంటున్నారు. అక్టోబర్ 15 న, తెలంగాణ హైకోర్టు పరీక్షను వాయిదా వేయాలని ఆదేశించాలని కోరుతూ రిట్ పిటిషన్‌లను కొట్టివేసింది.

# గ్రూప్-1 మెయిన్స్‌కు పకడ్బందీ ఏర్పాట్లు

## సీఎస్ శాంతికుమారి..31,383 మంది అభ్యర్థులు.. 46 పరీక్షా కేంద్రాలు

శాసనసభ /హైదరాబాద్ : ఈ నెల 21 నుంచి 27 వరకు జరిగే గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి పేర్కొన్నారు. ఆమె గురువారం సచివాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, పోలీసు కమీషనర్లు, ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యాలయం నుంచి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు, సచివాల యం నుంచి డీజీపీ జితేందర్, కమిషన్ కార్యదర్శి నవీన్ నికోలస్, ఎస్పీడీసీఎల్ ఎండీ ము ష్రాఫ్ అలీ, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ కర్ణన్, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి కలెక్టర్లు అనుదీప్, శశాంక్, గౌతమ్ తదితర అధికారులు పాల్గొన్నారు. సీఎస్ శాంతికుమారి మాట్లాడుతూ గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 31,383 మంది అభ్యర్థులు హాజరవుతుండగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో 46 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ పరీక్షల్లో ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రతీ అంశంలో అప్రమత్తంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. మధ్యాహ్నం ఒకటిన్నర తర్వాత పరీక్షా కేంద్రంలోకి అభ్యర్థులను అనుమతించేది లేదని నికోలస్ స్పష్టం చేశారు. దివ్యాంగులకు గంట అదనంగా కేటాయిస్తామన్నారు.

**వందలాది మంది అభ్యర్థుల ఆందోళన**

గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేసి, జీవో 29ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వందలాదిమంది అభ్యర్థులు గాంధీనగర్ కెనరా బ్యాంక్ పార్కులో




ఆందోళన చేపట్టారు. ప్రిలిమ్స్‌లో రిజర్వేషన్లు పాటించాలని సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ఉన్నా పాటించలేదని, వెంటనే రిజర్వేషన్లు పాటించాలని డిమాండ్ చేశారు. పోలీసు లు 20 మంది ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని బండ్లగూడ పోలీసస్టేషన్‌కు తరలించారు. కాగా, పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ అశోక్‌నగర్ చౌరస్తాలో అభ్యర్థులు గురువారం రాత్రి మెరుపు ధర్నా నిర్వహించారు.

**హైకోర్టులో అప్పీలు**

గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్ష తుది కీలో తప్పులు ఉన్నాయని, అందువల్ల ఆ పరీక్షను రద్దు చేసి మెయిన్స్ పరీక్ష నిర్వహించకుండా అడ్డుకోవాలని కోరుతూ హైకోర్టు డివిజన్ బెంచ్‌లో గురువారం అప్పీలు దాఖలైంది. ఫైనల్ కీలో తప్పులు ఉండటంతోపాటు వివిధ కారణాలతో ప్రాథమిక పరీక్షను రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లను సింగిల్ జడ్జి ధర్మాసనం మంగళవారం కొట్టేసింది. ఈ తీర్పును సవాలు చేస్తూ వికారాబాద్ జిల్లా పరిగి మండలం నస్కల్‌కు చెందిన గంగుల దామోదర్ రెడ్డి సహా ఐదుగురు అభ్యర్థులు అప్పీలు దాఖలు చేశారు. ఈ అప్పీలు శుక్రవారం విచారణకు వచ్చే అవకాశం ఉంది.

# అన్ని మతాలను గౌరవించాలి

శాసనసభ / కాసిపేట, అక్టోబరు 17 : మతం ఏదైనా మానవత్వాన్ని పెంపొందించి అన్ని మతాలను సమానంగా గౌరవించినప్పుడే ప్రపంచ శాంతి నెలకొంటుందని రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. గురువారం కల్వరి చర్చి నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్-షారోన్ నిర్వహించిన 50 రోజుల ఉపవాస దీక్ష విరమణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా మాట్లాడారు. మతాల పేరుతో దేశంలో కొందరు రెచ్చగొట్టి విధ్వంసాలు సృష్టిస్తున్నారని, మతాలను రెచ్చగొట్టి ఇతర దేవుళ్లపై దాడులు చేయడం హేయమైన చర్య




అని అన్నారు. మతాలను, దేవుళ్లను రాజకీయాల్లోకి లాగొద్దని, కాని కొందరు దేవుళ్లను రాజకీయ ఎజెండాలోనికి లాగి మత విశ్వాసాలపై దాడులు చేస్తున్నారన్నారు. ఇలాంటి చర్యలు సహేతుకమైనవి కావన్నారు. కల్వరి చర్చి నిర్వాహకులు ప్రవీణ్‌కుమార్ ప్రపంచ శాంతి కోసం ఉపవాస దీక్షలు చేయడాన్ని అభినందించారు. అనంతరం చర్చి నిర్వాహకులు అతిథులను సన్మానించారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, ఎంఎల్‌సీ దండె విఠల్, మాజీ మంత్రి వేణుగోపాల్ చారి, మున్సిపల్ చైర్‌పర్సన్ జక్కుల శ్వేతశ్రీధర్, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# చేప పిల్లల పంపిణీ పేరిట నిధుల గోల్‌మాల్



శాసనసభ /హైదరాబాద్ : చేపపిల్లల పంపిణీ పేరిట బీఆర్‌ఎస్ పాలనలో మంత్రులుగా పనిచేసిన తలసాని, హరీశ్‌రావు మత్స్యశాఖలో కోట్లాది నిధులు కొట్టేశారని రాష్ట్ర ఫిషర్మన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ ఆరోపించారు. గురువారం గాంధీభవన్‌లో సాయికుమార్ విలేకరులతో మాట్లాడుతూ, చేపల పంపిణీ వ్యవహారంలో ముదిరాజ్‌లు, బెస్తల మధ్య పంచాయతీ పెట్టి పబ్బం గడిపారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిషరీస్ డిపార్ట్‌మెంట్‌లో జరిగిన దోపిడీపై విజిలెన్స్ విచారణ జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట, మల్లన్న సాగర్‌లో హరీశ్‌రావు ఎన్ని చేపలు వేశారో చెప్పాలని, ఈ విషయంలో తనతో చర్చకు రావాలని సవాల్ విసిరారు. రొయ్యపిల్లల పంపిణీలోనూ తలసాని, హరీశ్‌రావు దోచుకున్నారని, విచారణ తర్వాత ఈ ఇద్దరూ జైలుకు వెళ్లడం ఖాయమని స్పష్టం చేశారు. చెరువు వాతావరణ పరిస్థితులకు సంబంధం లేకుండా గత పదేళ్ళుగా చేపలు వేశారని, కానీ ఈ సారి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి చెరువు వాతావరణ పరిస్థితిని బట్టి చేపపిల్లలు వేస్తున్నట్టు చెప్పారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నవరాత్రుల నుంచి చేప పిల్లల పంపిణీ ప్రారంభించిందని, రాష్ట్రవ్యాప్తంగా అన్ని చెరువుల్లో చేపపిల్లల పంపిణీ జరుగుతుందని సాయికుమార్ ప్రకటించారు.

# ఇచ్చింది తీసుకో.. లేదంటే పో!! సన్న ధాన్యం కొనుగోళ్లలో మిల్లర్ల దోపిడి



శాసనసభ / నల్లగొండ, అక్టోబరు 17 : బహిరంగ మార్కెట్‌లో సన్న బియ్యం రకాలకు విపరీతమైన ధర పలుకుతున్నా వాటిని పండించిన రైతులు మాత్రం లబ్ధి పొందడం లేదు. మిల్లర్లు రైతులను అడ్డగోలుగా దోచుకుంటున్నారు. కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయడంతోపాటు రూ.500 బోనస్ కూడా ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటిదాకా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో.. 'మేము చెప్పిందే ధర' అనే పరిస్థితిని మిల్లర్లు సృష్టించారు. ఇచ్చింది తీసుకో.. లేదంటే వెళ్లిపో అంటూ రైతులను బెదిరించి తమకు నచ్చిన ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. ఫలితంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. సన్నధాన్యానికి కనీస మద్దతు ధర క్వింటాల్‌కు రూ. 2,320 కాగా బోనస్ రూ. 500 కలిపి ప్రభుత్వం కొనుగోలు చేస్తామని ప్రకటించింది. అయితే, కొనుగోలు కేంద్రాలు ఇప్పటిదాకా ప్రారంభించలేదు. దీంతో రైతులు తమకు సమీపంలోని రైస్ మిల్లు పాయింట్ల వద్ద ధాన్యాన్ని విక్రయిస్తున్నారు. ఇలా నల్లగొండ జిల్లా మిర్యాలగూడ, చిట్యాల ప్రాంతాల్లోని మిల్‌పాయింట్ల వద్ద ధాన్యం విక్రయిస్తున్న రైతులకు కనీస మద్దతు ధర కూడా లభించడం లేదు. ఇక్కడ కనీసం రూ. 2,800 ఇవ్వాల్సిన ధరను ధాన్యం పచ్చిగా ఉందంటూ రూ. 2,100 నుంచి రూ. 2,300కే పరిమితం చేస్తున్నారు. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం రావులపెంటకు చెందిన ఓ రైతు 40 క్వింటాళ్ల సన్నధాన్యాన్ని (కావేరి చింట్లు) గురువారం మిర్యాలగూడలోని ఓ ప్రముఖ రైస్‌మిల్ పాయింట్ వద్దకు తీసుకువస్తే రూ. 2,200 ధర నిర్ణయించారు. తెచ్చిన ధాన్యాన్ని వెనక్కి తీసుకెళ్లలేక గత్యంతరం లేని పరిస్థితుల్లో అదే ధరకు రైతు విక్రయించాడు. నిజానికి, సన్న ధాన్యం సీఎంఆర్ శాతాల (పచ్చి బియ్యం 59 కిలోలు, బాయిల్డ్ అయితే 60 కిలోలు)ను తగ్గించాలని మిల్లర్లు ఇటీవల మంత్రులను కోరారు. దీనిపై మంత్రి వర్గ ఉప సంఘం ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఈలోగా వరి కోతలు మొదలవ్వడంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని నల్లగొండ, సూర్యాపేట, చండూరు డివిజన్ల నుంచి మిర్యాలగూడ ప్రాంతంలోని మిల్లుల వద్దకు రైతులు ధాన్యం తీసుకొస్తున్నారు. దీంతో మిల్లు పాయింట్ల వద్ద మిల్లర్లు నేరుగా రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. ఈ సీజన్‌లో విదేశాలకు కూడా సన్న బియ్యాన్ని ఎగుమతి చేసేందుకు కేంద్రం అనుమతించడం, రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడాన్ని మిల్లర్లు అవకాశంగా మార్చుకున్నారు. తమకు నచ్చిన ధరకు రైతుల నుంచి ధాన్యాన్ని కొంటున్నారు. పైగా, సీఎంఆర్‌పై ప్రభుత్వం దిగివచ్చే దాకా మార్కెట్లో సన్న ధాన్యాన్ని క్వింటాల్‌కు రూ. 2,400కి మించి కొనుగోలు చేయవద్దని మిల్లర్లు అంతర్గతంగా అవగాహనకు వచ్చినట్లు తెలుస్తోంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం గమనార్హం.

# పత్రికలు నిజాలు తెలుసుకొని వార్తలు రాయాలి ప్రజల్లో అపోహలు కల్పించేలా రాయకూడదు

## మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి




శాసనసభ / హైదరాబాద్: పత్రికలు నిజ నిజాలు తెలుసుకొని వార్తలు రాయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఒకటి, రెండు పార్టీల పత్రికలు పనిగట్టుకొని కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం, మంత్రులపై అసత్య వార్తలు రాస్తూ శునకానందం పొందుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పత్రికలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉండాలి తప్ప ప్రజల్లో అపోహలు కల్పించేలా వార్తలు రాయకూడదని హితవు పలికారు. కొన్ని పత్రికలు పార్టీలను సంతృప్తిపరిచే వార్తలు రాయడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఓ పత్రిక తాను హెలికాప్టర్ అడిగితే అధికారులు వద్దన్నట్టు వార్త రాసిందని, సీఎంకు, మంత్రులకు మధ్య విభేదాలు సృష్టించేలా ఓ పార్టీ పత్రిక వెకిలి రాతలు రాస్తోందని చెప్పారు. ఫోన్ ట్యాంపింగ్‌కు పాల్పడ్డ ప్రభాకర్ రావును అమెరికాకు పంపిన విషయం, హరీశ్ రావు, కేటీఆర్ అక్కడకు వెళ్లి భారతదేశంలోకి అడుగుపెట్టొదంటూ ఆయన్ను హెచ్చరించిన విషయాన్ని ఆ పత్రిక రాయాల్సిందని ఎద్దేవా చేశారు. హరీశ్‌రావు పార్టీలో రెండో స్థానం కోసం కేసీఆర్‌ను బ్లాక్‌మెయిల్ చేస్తున్న విషయాన్ని ఆ పత్రిక రాస్తే బాగుంటుందని అన్నారు.

శాసనసభ

శుక్రవారం 18 అక్టోబర్ - 2024

## మహేశ్-రాజమౌళి మూవీ..
## ఒకటి కాదు.. రెండు భాగాలు..?




మహేశ్‌బాబు కథానాయకుడిగా ఎస్.ఎస్. రాజమౌళి దర్శకత్వంలో ఓ యాక్షన్ అడ్వెంచర్ మూవీ పట్టాలెక్కనున్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం చిత్రం బృందం దృష్టి అంతా SSMB29కు సంబంధించిన ప్రీ ప్రొడక్షన్ పనులపైనే ఉంది. ఈ నేపథ్యంలో ఓ ఆసక్తికర వార్త ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. ఈ మూవీని రెండు భాగాలుగా తీసుకొచ్చే ఆలోచనలో ఉన్నారట. కథకు ఉన్న ప్రాధాన్యం దృష్ట్యా ఒకే భాగంలో చెప్పడం సాధ్యమయ్యే పనికాదని చిత్ర బృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే అడ్వెంచర్ కథకావడం, భారీ బడ్జెట్ కేటాయించడం, అలాగే స్టార్ నటీనటులు భాగస్వాములు కావడంతో ఈ దిశగా ఆలోచిస్తున్నారట.ఇదే సమయంలో మరొక వార్త కూడా చక్కర్లు కొడుతోంది. ఈ అడ్వెంచర్ జానర్‌లో సీక్వెల్స్ వస్తాయని కూడా చెబుతున్నారు. అంటే, 'ఇండియానా జోన్స్' మాదిరిగా ఒకదాని తర్వాత ఒకటి వస్తాయని అంటున్నారు. ప్రధాన పాత్రలు అలాగే ఉండి, కథ, కథనాలు మారతాయి. తాజా అప్‌డేట్‌లపై చిత్ర బృందం నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు.మరోవైపు ఈ మూవీ షూట్ జనవరి నుంచి ప్రారంభం కానుందని రచయిత విజయేంద్రప్రసాద్ ఇటీవల చెప్పారు. ఈ కథ రాయడానికి దాదాపు రెండేళ్లు టైమ్ పట్టిందన్నారు. ఇక మహేశ్ కూడా పొడవాటి జుట్టు, గడ్డంతో పాత్రకు తగినట్లు మేకోవర్ అవుతున్నారు. మహేశ్‌బాబును ఓ సరికొత్త అవతార్‌లో చూపించనున్నారు. అమెజాన్ అడవుల నేపథ్యంలో సాగే ఈ కథలో పలువురు విదేశీ నటులు కనిపించనున్నారు. భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ దీనిని అనువదించనున్నారు. దుర్గా ఆర్ట్స్‌పై కె.ఎల్.నారాయణ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.ఈ చిత్రానికి'గరుడ'అనే టైటిల్ కూడా పరిశీలనలో ఉంది.



## ఆ సినిమా చూసుంటే.. 'ది గోట్'ని బెటర్‌గా చేసేవాడిని: వెంకట్ ప్రభు




విజయ్ హీరోగా దర్శకుడు వెంకట్ ప్రభు తెరకెక్కించిన లేటెస్ట్ మూవీ 'ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైమ్' (ది గోట్ విడుదలకు ముందే ఈ సినిమా.. గతంలో వచ్చిన 'రాజదురై' చిత్రాన్ని పోలి ఉందంటూ నెట్టింట చర్చ సాగింది. అప్పుడు టీమ్ స్పందించలేదు. తాజాగా వెంకట్ ప్రభు కోలీవుడ్ మీడియాతో మాట్లాడుతూ.. 'రాజదురై'పై వ్యాఖ్యలు చేశారు. ''రాజదురై', 'ది గోట్' సినిమాల కథలకు పోలికలున్నాయనే సంగతి 'ది గోట్' విడుదలయ్యేంత వరకూ నాకు తెలియదు. ఆ విషయం ముందుగానే తెలిసి ఉంటే.. 'రాజదురై' సినిమాని పూర్తిగా చూసి 'ది గోట్'ను బెటర్ మూవీగా తీర్చిదిద్దేవాడిని" అని అన్నారు. డైరెక్టర్ కామెంట్స్ నెట్టింట వైరల్‌గా మారాయి. దీనిపై సినీ అభిమానుల నుంచి మిశ్రమ స్పందనలు వస్తున్నాయి.విజయ్ తండ్రి దర్శకత్వంలో 'రాజదురై'విజయ్ తండ్రి ఎస్.ఎ.చంద్రశేఖర్ తెరకెక్కించిన చిత్రమే 'రాజదురై'. విజయకాంత్ హీరోగా రూపొందిన ఆ సినిమా 1993లో విడుదలైంది. ఈ యాక్షన్ డ్రామా మూవీలోనూ కథానాయకుడు ద్విపాత్రాభినయం చేశారు.'ది గోట్' ఇలా దేశ రక్షణ కోసం ఎంతకైనా తెగించే ఓ ఏజెంట్ కథతో రూపొందింది 'ది గోట్'. మాస్కోకి వెళ్లిన ఏజెంట్‌కు.. చనిపోయాడనుకున్న తన కొడుకు కనిపిస్తాడు. ఓ రౌడీ బృందం ఉచ్చులో చిక్కుకొని ఉన్న తన బిడ్డను కాపాడి భారత్‌కు తీసుకొస్తాడు. అలా వచ్చిన కొడుకే తండ్రి పాలిట యముడిలా మారి దేశానికి పెను సమస్యలా మారడం.. ఈ క్రమంలో అతడి ఆట కట్టించేందుకు ఆ తండ్రి ఏం చేశాడన్న అంశాలతో తెరకెక్కింది. రెండు పాత్రల్లోనూ విజయ్ నటించారు. యంగ్ లుక్ కోసం డీ- ఏజింగ్ టెక్నాలజీ వినియోగించారుగానీ అది ప్రేక్షకులపై ప్రభావం చూపలేకపోయింది. మీనాక్షీ చౌదరి, స్నేహ, ప్రశాంత్, వైభవ్ తదితరలు కీలక పాత్రలు పోషించగా శివ కార్తికేయన్‌లాంటి వారు అతిథులుగా మెరిసిన ఈ సినిమా సెప్టెంబరు 5న విడుదలైంది. ప్రస్తుతం ఓటీటీ 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతోంది.

## కుడి చేత్తో చేసే దానం ఎడమ చేతికి తెలియకూడదు..
## ఇదే నిదర్శనం : మంచు విష్ణు

మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ (మా) మెంబర్స్, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించిన శంకర ఐ ఫౌండేషన్ వారికి సినీ నటుడు 'మా' అధ్యక్షుడు మంచు విష్ణు కృతజ్ఞతలు తెలిపారు.ప్రతి ఒక్కరిలోనూ దానగుణం పెరగాలని కోరారు. గురువారం హైదరాబాద్‌లోని శంకర ఐ ఆస్పత్రి ఆధ్వర్యంలో 'మా' మెంబర్స్, వారి కుటుంబ సభ్యులకు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మంచు విష్ణు మాట్లాడారు."మొదటగా ఫీనిక్స్ ఫౌండషన్ చుక్కపల్లి అవినాష్‌గారి ధన్యవాదాలు. ఇటీవల ఆయన ఫోన్ చేసి 'మా' సభ్యుల కోసం హెల్త్ క్యాంపు నిర్వహిస్తున్నారు కదా! శంకర ఐ ఆస్పత్రిలో కూడా క్యాంపు పెడితే బాగుంటుంది'అని సలహా ఇచ్చారు. మేము అడిగిన వెంటనే ఆస్పత్రి యాజమాన్యం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. శంకర ఆస్పత్రి గురించి ఇంతకు ముందే తెలిసినా, ఇక్కడకు వచ్చి చూస్తుంటే మేము ఇంకా నేర్చుకోవాల్సింది చాలా ఉ ందని అనిపిస్తోంది. ప్రముఖ వైద్యులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ ఆర్.వి.రమణి గురించి విన్నాం. ఆస్పత్రులు ఏర్పాటు చేసి, ఎంతో మందికి వారు ఉచిత కంటి వైద్యం అందిస్తున్నారు. 'కుడి చేయి ఇచ్చిన దానం ఎడమ చేయికు తెలియకూడదు' అంటారు. అందుకు ఇది నిదర్శనం ఫీనిక్స్ ఫౌండేసన్. ఎన్నో మంచి కార్యక్రమాలు చేస్తున్నా, ఎప్పుడూ బయటకు చెప్పుకోలేదు. అలాగే శంకర ఐ ఆస్పత్రి లక్షల మందికి ఉచిత చికిత్స అందిస్తోంది. వీళ్లు కూడా గొప్పలు చెప్పుకోలేదు. అందరూ వీళ్లను చూసి నేర్చుకోవాలి. మన భారతీయులకు దానం




గుణం తక్కువ అంటారు. ఇప్పుడిప్పుడే ఇతరులకు సాయం చేసే గుణం అందరిలోనూ పెరుగుతోంది. ఇంకా ఎక్కువ మంది ముందుకు రావాలి. కంచి కామకోటి పీఠాధిపతులంటే మాకెంతో గౌరవం. శంకర ఐ ఆస్పత్రి ద్వారా సేవలు చేస్తుంటే, వాళ్ల ఆశీస్సులు మాకు ఇస్తున్నట్లు ఉంది. ఈ సందర్భంగా ఒక విషయం చెబుతున్నా. శంకర ఐ ఆస్పత్రికి 'మా' అసోసియేషన్ తరపున అవసరమైన సహాయ అందిస్తాం" అని మంచు విష్ణు అన్నారు.ఇక మంచు విష్ణు సినిమాల విషయానికొస్తే.. ఆయన టైటిల్ పాత్రలో ముఖేశ్ కుమార్ సింగ్ రూపొందిస్తున్న పాన్ ఇండియా చిత్రం 'కన్నప్ప'. మోహన్‌బాబు నిర్మిస్తున్నారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ప్రభాస్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, మోహన్‌లాల్ తదితరులు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. శరవేగంగా చిత్రీకరణ జరుపుకొంటున్న ఈ మూవీ త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇటీవల విడుదల చేసిన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ అంచనాలను పెంచాయి.

## ఐరన్‌లెగ్ నుంచి మహానటిగా..
## స్ఫూర్తినింపే కీర్తి సురేశ్ ప్రయాణమిదీ

అందాన్ని పక్కనపెట్టి అభినయాన్ని ముందుపెట్టి ప్రేక్షకులను కట్టిపడేసే నాయికల్లో కీర్తి సురేశ్ ఒకరు. సినీ నేపథ్య కుటుంబం కావడంతో తెరంగేట్రం తేలికైనా తర్వాత ప్రయాణం అనుకున్నంత సాఫీగా సాగలేదు.ఐరన్‌లెగ్ ముద్ర నుంచి బయటపడి ఈతరం మహానటి అనిపించుకున్నారు. నేడు ఆమె పుట్టినరోజు సందర్భంగా ఆ జర్నీ సంగతులివీ..ఆగిపోయిన సినిమాలు!నటులు సురేశ్‌కుమార్, మేనకల కుమార్తె కీర్తి సురేశ్.. 'పైలట్స్'తో బాలనటిగా తొలిసారి మెరిశారు. మరో రెండు మలయాళ సినిమాల్లోనూ చైల్డ్ ఆర్టిస్ట్‌గా సందడి చేసిన ఆమె మోహన్‌లాల్ మూవీ 'గీతాంజలి'తో హీరోయిన్‌గా మారారు. అంతకు ముందు మూడు సినిమాలు కీర్తి హీరోయిన్‌గా ఖరారుకాగా చిత్రీకరణ మధ్యలోనే ఆగిపోయాయి. గీత, అంజలిగా తొలి ప్రయత్నంలోనే ద్విపాత్రాభినయం చేసి ఆకట్టుకున్నా వసూళ్లపరంగా సినిమా నిరాశపరిచింది. ఆ తర్వాత నటించిన 'రింగ్ మాస్టర్' ఫర్వాలేదనపించినా.. తన ఫస్ట్ తమిళ్ ఫిల్మ్ 'ఇదు ఎన్న యామమ్' మాయ చేయలేకపోయింది. టాలీవుడ్‌లో నటించిన తొలి సినిమా 'రెండు జళ్ల సీత' పేర్లు మారుతూ.. విడుదల వాయిదా పడుతూ వస్తోంది. మూడు పరిశ్రమల్లోనూ ఫలితం దక్కకపోవడంతో కెరీర్ ప్రారంభంలో ఆమెపై ఐరన్‌లెగ్ ముద్రపడింది. 'ఆ ట్రోల్స్‌ని పట్టించుకోకుండా ముందుకెళ్లా. అందుకే ఇవాళ ఇలా ఉండగలిగా' అంటుంటారామె.ముందు భయపడినా..'నేను.. శైలజ'తో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన కీర్తి మంచి విజయాన్ని అందుకున్నారు. దీంతో, ఇటు టాలీవుడ్‌లో.. అటు కోలీవుడ్‌లో అవకాశాలు వరించాయి. కమర్షియల్ మూవీస్ చేసుకుంటూ వెళ్తున్న ఆమెలోని అసలైన నటిని బయటకు తీసుకొచ్చిన చిత్రం 'మహానటి' . అలనాటి నటి సావిత్రి పాత్ర పోషించడం కీర్తికి రాసిపెట్టుంది. సావిత్రి బయోపిక్ కోసం ముందుగా వేరే హీరోయిన్లను అనుకున్నా చివరకు కీర్తికే ఆ ఛాన్స్ దక్కింది. పెద్ద ప్రాజెక్టు.. ఓవర్‌నైట్ స్టార్ అయిపోవచ్చని ఎగిరిగంతేలేయలేదు. సావిత్రిగా నటించాలనే ఆలోచనే ఆమెను భయపెట్టింది. ఎంతోమంది ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న సావిత్రి పాత్రకు తాను న్యాయం చేయలేకపోతే.. అప్పటి వరకూ ఉన్న పేరు కూడా పోయే ప్రమాదముందనుకున్నారు. 'మీరు చేయగలరు..!' అంటూ ఆ చిత్ర దర్శకుడు నాగ్ అశ్విన్ ప్రోత్సహించడంతో ధైర్యంగా ముందడుగేశారు. కానీ, ప్రయాణం సాగుతున్న కొద్దీ విమర్శలు పలకరిస్తూనే వచ్చాయి. 'సావిత్రిగా కీర్తి సురేశ్ సెట్ అవుతుందా? ఆమె నటనానుభవం కూడా తక్కువే' అని చాలామంది పెదవి విరిచారు. దీనిపై ఆమె ఓ సందర్భంలో స్పందిస్తూ.. ''ఈ పాత్ర ఎంపిక చేసుకునే సమయంలో నాపై నాకే డౌట్ ఉంది. ఇతరులు సందేహించడంలో తప్పేముంది?" అంటూ తానెంత పాజిటివ్‌గా ఉంటారో తెలిపారు. ముందు భయపడినా.. మెల్లగా పాత్రలో ఒదిగిపోయేందుకు తగిన కసరత్తులు చేశారు. ఆహార్యంలోనే కాకుండా అభినయంలోనూ అచ్చం సావిత్రిని గుర్తు చేశారు. జాతీయ అవార్డు పొందారు. సాటి హీరోయిన్లకు స్ఫూర్తిగా నిలిచారు.

## ఐపీఎల్ 2025.. ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా భారత మాజీ క్రికెటర్




ఢిల్లీ క్యాపిటల్స్ హెడ్ కోచ్‌గా టీమ్‌ఇండియా మాజీ క్రికెటర్ హేమంగ్ బదానీ బాధ్యతలు చేపట్టనున్నాడు. అటు..ఫ్రాంచైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా భారత మాజీ ఆటగాడు వేణుగోపాల్ రావును ఢిల్లీ క్యాపిటల్స్ నియమించింది.ఈ విషయాన్ని సోషల్ మీడియా ద్వారా ప్రకటించింది. ఏడేళ్లపాటు ఢిల్లీ హెడ్ కోచ్‌గా ఉన్న రికీ పాంటింగ్‌ను ఇటీవల తొలగించిన సంగతి తెలిసిందే. గత సీజన్ వరకు ఢిల్లీ ఫ్రాంచైజీ డైరెక్టర్ ఆఫ్ క్రికెట్‌గా సౌరభ్ గంగూలీ కొనసాగాడు. తాజాగా అతడి స్థానంలో వేణుగోపాల్ రావుకు ఆ బాధ్యతలు అప్పగించారు.

## రెండో రోజు ముగిసిన ఆట..
## 134 పరుగుల ఆధిక్యంలో న్యూజిలాండ్



టీమ్‌ఇండియాతో జరుగుతున్న మ్యాచ్‌లో న్యూజిలాండ్ భారీ ఆధిక్యం దిశగా సాగుతోంది. తొలుత బంతితో అదరగొట్టి మొదటి ఇన్నింగ్స్‌లో భారత జట్టును 46 పరుగులకే ఆలౌట్ చేసిన కివీస్..తర్వాత బ్యాటింగ్‌లోనూ సత్తాచాటుతోంది. రెండో రోజు ఆట ముగిసే సమయానికి 3 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. రచిన్ రవీంద్ర (22 బ్యాటింగ్), డారిల్ మిచెల్ (14 బ్యాటింగ్) నాటౌట్‌గా క్రీజులో ఉన్నారు. ప్రస్తుతం న్యూజిలాండ్ 134 పరుగుల ఆధిక్యంలో ఉంది. ఓపెనర్ డేవాన్ కాన్వే (91బీ 105 బంతుల్లో 11 ఫోర్లు, 3 సిక్స్‌లు) దూకుడుగా ఆడి శతకం ముంగిట పెవిలియన్ చేరాడు. విల్ యంగ్ (33), టామ్ లాథమ్



(15) పరుగులు చేశారు. భారత బౌలర్లలో కుల్‌దీప్ యాదవ్, రవీంద్ర జడేజా, అశ్విన్ తలో వికెట్ పడగొట్టారు. కాన్వే ఆరంభం నుంచే దూకుడుగా ఆడగా.. టామ్ లాథమ్ అతడికి సహకరించాడు. లాథమ్‌ను కుల్‌దీప్ యాదవ్ వికెట్ల ముందు దొరకబుచ్చుకోవడంతో 67 పరుగుల వద్ద కివీస్ మొదటి వికెట్ కోల్పోయింది. తర్వాత విల్ యంగ్‌తో కలిసి కాన్వే ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. విల్ యంగ్‌ను జడేజా ఔట్ చేయడంతో 75 పరుగుల పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. కాసేపటికే అశ్విన్ బౌలింగ్‌లో కాన్వే రివర్స్ స్వీప్ షాట్ ఆడబోయి క్లీన్‌బౌల్డ్ అయ్యాడు.భారత్ 44 పరుగులకే ఆలౌట్ తొలుత బ్యాటింగ్ చేసిన టీమ్‌ఇండియా 44 పరుగులకే కుప్పకూలింది. స్వదేశంలో టీమ్‌ఇండియాకిదే అత్యల్ప స్కోరు. రిషభ్ పంత్ (20), యశస్వి జైస్వాల్ (13) మాత్రమే రెండంకెల స్కోరు సాధించారు. రోహిత్ శర్మ, కోహ్లి, సర్ఫరాజ్ ఖాన్, కేఎల్ రాహుల్, రవీంద్ర జడేజా డకౌటయ్యారు. మ్యాట్ హెన్రీ (15/5), విలియం ఓరౌర్కే (4/22) టీమ్‌ఇండియా పతనాన్ని శాసించారు. టిమ్ సౌథీ ఒక వికెట్ తీశాడు.రిషభ్ పంత్‌కు గాయం భారత వికెట్ కీపర్ రిషభ్ పంత్ గాయం కారణంగా మైదానం వీడాడు. కివీస్ ఇన్నింగ్స్ 37 ఓవర్‌ను జడేజా వేశాడు. ఈ ఓవర్‌లో చివరి బంతికి కాన్వే షాట్ ఆడేందుకు ప్రయత్నించి విఫలమయ్యాడు. ఈ క్రమంలో బంతి ఆఫ్ స్టంప్ మీదుగా వెళ్లి పంత్ మోకాలికి తగిలింది. దీంతో అతడు నొప్పితో విలవిల్లాడాడు. ఫిజియోలు వచ్చి పంత్‌కు చికిత్స అందించారు. అయితే, బాధ తాళలేక అతడు మైదానాన్ని వీడాడు. అనంతరం ధ్రువ్ జురెల్ వికెట్ కీపింగ్ చేశాడు.

## 'ఇక మీరిద్దరు టెస్టుల్లోనూ రిటైరైతే బెటర్'.. భారత స్టార్ ద్వయంపై ట్రోలింగ్



టీమ్‌ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మపై సోషల్ మీడియాలో ట్రోలింగ్ మొదలైంది. న్యూజిలాండ్‌తో (IND vs NZ) మొదటి టెస్టు మ్యాచ్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 2 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు.వన్‌డౌన్‌లో వచ్చిన విరాట్ కోహ్లి పరుగుల ఖాతా తెరవలేదు. దీంతో వారిద్దరిని టార్గెట్ చేస్తూ విమర్శలు వచ్చాయి. బౌలర్లకు సహకరిస్తున్న పిచ్‌పై టాస్ నెగ్గిన రోహిత్ బ్యాటింగ్ తీసుకోవడం ఏంటని ప్రశ్నలూ తలెత్తాయి. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 46 పరుగులకే ఆలౌట్ కాగా.. ఐదుగురు బ్యాటర్లు డకౌట్‌గా పెవిలియన్‌కు చేరారు. బాధ్యతగా ఆడాల్సిన సమయంలో వికెట్‌ను ఇచ్చేయడంపై రోహిత్‌పై క్రికెట్ అభిమానులు విమర్శనాస్త్రాలు సంధించారు. బంగ్లాదేశ్‌తో టెస్టులో కనీసం 30 పరుగులు కూడా చేయలేదని.. ఇప్పుడు సింగిల్ డిజిట్‌కే పరిమితం కావడం దారుణమని వ్యాఖ్యలు చేస్తున్నారు."రోహిత్, విరాట్ మీరు టీ20లకు వీడ్కోలు పలికారు. టెస్టుల్లోనూ పక్కకు వైదొలిగి కుర్రాళ్లకు ఛాన్స్ ఇవ్వండి""విరాట్‌కు అదృష్టం కలిసిరాలేదు. కానీ, రోహిత్ అలాంటి షాట్ కొట్టకుండా ఉండాల్సింది. పిచ్ చాలా ట్రికీగా ఉన్నప్పుడు అనవసర షాట్లకు వెళ్లకుండా ఉండాలి""ఇన్నాళ్లుగా టెస్టు క్రికెట్ ఆడింది చాలు. ఇకనైనా యువ క్రికెటర్లకు మార్గం చూపించు""గత పది ఇన్నింగ్స్‌ల్లో విరాట్ కోహ్లి ఒక్క హాఫ్ సెంచరీ కూడా చేయలేదు. అతడు జట్టులో ఉండటం నష్టమే. ఇలాగే కొనసాగితే ఫ్యాబ్ 4 నుంచి తొలగాల్సి ఉ ంటుంది""రోహిత్ దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించడం తప్పులేదు. కానీ, పరిస్థితులను అంచనా వేయాలి. పిచ్ బౌలింగ్‌కు బాగా సహకరించింది. అలాంటి సమయంలో కాస్త ఓర్పు ప్రదర్శిస్తే బాగుండేది"




తెలంగాణ
శాసనసభ
తెలుగు దినపత్రిక
# జిల్లా అనుబంధం
|| శుక్రవారం 18 అక్టోబర్ - 2024 || పేజీలు : 4

## నిరుద్యోగులకు మరో గుడ్‌న్యూస్..

# త్వరలోనే జూనియర్ లైన్‌మెన్



**హైదరాబాద్ / శాసనసభ న్యూస్ ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్ర నిరుద్యోగులకు మరో గుడ్‌న్యూస్.. త్వరలోనే రాష్ట్ర విద్యుత్తు పంపిణీ సంస్థల్లో ఖాళీగా ఉన్న జూనియర్ లైన్‌మెన్ (జేఎల్‌ఎం) పోస్టుల భర్తీకి త్వరలోనే నోటిఫికేషన్లు వెలువడనున్నాయి. ఈ మేరకు డిస్కంలు రంగం సిద్ధం చేస్తున్నాయి. హైదరాబాద్ కేంద్రంగా ఉన్న దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్), వరంగల్ కేంద్రంగా ఉన్న ఉత్తర తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీఎన్‌ఎస్పీడీసీఎల్) ల్లో ఇప్పటికే 3,500 వరకు జేఎల్‌ఎం, ఇతర పోస్టులు ఖాళీగా ఉన్నట్లు తేలింది. ఈ పోస్టుల భర్తీకి అక్టోబర్ నెలలోనే ఉద్యోగ నోటిఫికేషన్ వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది. టీ ఎన్ ఎస్పీ డీ సీ ఎల్ లో 1,550 వరకు జేఎల్‌ఎం పోస్టులు ఉన్నాయి. ఇక హైదరాబాద్ పరిధిలోనే 550 ఖాళీలున్నాయి. గతంలో ఇచ్చిన నియామక నోటిఫికేషన్ లో అర్హులైన అభ్యర్థులు లేకపోవడంతో హైదరాబాద్ నగర పరిధిలో ఏకంగా 200 వరకు పోస్టులు మిగిలిపోయాయి. వీటన్నిటినీ కలిపి మరో కొత్త నోటిఫికేషన్ జారీ చేయాలని అధికారులు యోచిస్తున్నారు. మహిళలు కూడా ఈ పోస్టులకు అర్హులు కావడంతో త్వరలోనే ఈ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని అధికారులు భావిస్తున్నారు. మరోవైపు 50 వరకు అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పోస్టులు ఉండటంతో వీటి భర్తీకి కూడా టీజీఎస్పీడీసీఎల్ నియామక ప్రకటన జారీ చేయనుంది. జేఎల్‌ఎం, అసిస్టెంట్ ఇంజినీర్ (ఏఈ) పోస్టుల భర్తీకి అక్టోబరులోనే నోటిఫికేషన్ ఇచ్చేందుకు డిస్కంలు ప్రయత్నిస్తున్న ఎస్సీ వర్గీకరణపై ప్రభుత్వం ఇంకా నిర్ణయం తీసుకోకపోవడంతో ప్రభుత్వ అనుమతి మేరకే ముందుకు వెళ్లనున్నట్లు తెలుస్తుంది. ఎస్సీ వర్గీకరణ అంశం తేలిన తర్వాతే తదుపరి ఉద్యోగ నోటిఫికేషన్లు అని ఇటీవల ఉపసంఘం ప్రకటించింది కూడా. ఈ నేపథ్యంలో ముందుగానే ఉద్యోగ ప్రకటన ఇచ్చిరా పోస్టుల భర్తీ నాటికి వర్గీకరణపై ప్రభుత్వ నిర్ణయాన్ని బట్టి వ్యవహరించాలని డిస్కంలు భావిస్తున్నాయి. ఈ ప్రతిపాదనకు ప్రభుత్వం అనుమతిస్తే.. ఈ నెలలోనే ప్రకటన వెలువడనుంది.

# రైతు సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తున్నాం



**నల్లగొండ, శాసన సభ :** నల్లగొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్.ఎల్.బి.సీ బత్తాయి మార్కెట్ యార్డ్ లో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, అలాగే పత్తి కొనుగోలు కేంద్రాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు మరియు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఇరువురు మంత్రులు కలిసి ప్రారంభించారు. అనంతరం మాట్లాడిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు.. గడచిన 5 సంవత్సరాలలో రైతుకు ఏ బ్యాంకులో ఎంత బాకీ ఉన్నా రెండు లక్షల వరకు రుణమాఫీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్లో నిర్ణయం తీసుకున్నదని, క్యాబినెట్ నిర్ణయం ప్రకారం 22 లక్షల తెల్ల కార్డులు కలిగిన రైతులకు ఇది వరకే 18 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేస్తూ వారి ఖాతాలలో జమ చేయడం జరిగిందని, ఈ నెలాఖరు నాటికి తెల్ల కార్డులు లేని 4 లక్షల మంది రైతులకు వారి ఖాతాలలో రుణమాఫీ డబ్బులు జమచేస్తామని తెలిపారు. 2 లక్షల రూపాయల పైన రుణాలు ఉన్న రైతులకు కూడా రుణాలు మాఫీ చేసేందుకు షెడ్యూల్ ప్రకటిస్తామని, ఎట్టి పరిస్థితులలో ఈ పంట కాలంలోనే 31 వేల కోట్ల రూపాయల రుణమాఫీని చేసి తీరుతామని మంత్రి స్పష్టం చేశారు. దీంతోపాటు, పంట కాలానికి 7500 రూపాయలు రైతు భరోసా ఇచ్చేందుకు నిర్ణయం తీసుకోవడం జరిగిందని, ఎన్ని ఇబ్బందులు వచ్చినా రైతు భరోసా చేస్తామని వెల్లడించారు. అలాగే ఈ సంవత్సరం నుండే రైతు పంటల బీమా ను సైతం అమలు చేస్తామని, రైతులు ఏ పంట వేసినా.. ప్రభుత్వమే ప్రీమియం చెల్లించి రైతు పంట బీమా ఇచ్చే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలులో భాగంగా రైతులు ధాన్యాన్ని సక్రమంగా కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, పత్తిని సైతం అలాగే తేవాలని, ఈ సంవత్సరం తెలంగాణలో కోటి 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండి దేశానికి అన్నం పెట్టే విధంగా తెలంగాణ తయారుకానుందని తెలిపారు. జనవరి నుండి రేషన్ కార్డుల ద్వారా అందరికీ సన్న బియ్యం ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందని, అందుకే సన్న రకాలకు మద్దతు ధర తో పాటు, 500 రూపాయల బోనస్ వస్తుంది అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి ,అదరపు కలెక్టర్ జి శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ అధికారు లు తదితరులు పాల్గొన్నారు.

# సాగర్ వద్ద కృష్ణమ్మ సవ్వడి

## - నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీరు విడుదల



**నాగార్జున సాగర్ / శాసన సభ :** కృష్ణానది పరివాహక ప్రాంతంలో కురుస్తున్న వర్షాలతో బుధవారం నాడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు నాలుగు క్రస్ట్ గేట్లను ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్లు నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఇంజనీర్లు తెలిపారు. ప్రస్తుతం శ్రీశైలం జలాశయం నుండి నాగార్జునసాగర్ కు ఇన్ఫ్లోగా 77 వేల 29 క్యూసెక్కుల వరదనీరు సాగర్ జలాశయానికి వచ్చే చేరుతుంది. వచ్చిన నీటిని వచ్చినట్లుగా అంతే మొత్తంలో 77 వేల 29 క్యూసెక్కుల నీటిని దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నాలుగు ట్రస్ట్ గేట్లను ఐదు అడుగుల మేరకు ఎత్తి 32వేల 4 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు అధికారులు పేర్కొన్నారు.

# వావిళ్ళ పల్లి గ్రామబిడ్డ కు విశిష్ట పురస్కారం – జక్కర్తి రాజు




**చండూర్ అక్టోబర్ 17 (శాసనసభ న్యూస్) :** సంస్థాన్ నారాయణ పురం మండలం పరిధిలో వావిళ్ళ పల్లి గ్రామంలో గురువారం రోజు మాజీ ఉప సర్పంచ్ జక్కర్తి రాజు మాట్లాడుతూ మంగళవారం రోజున ఇంటర్నేషనల్ వైట్ కెన్ సేఫ్టీ డే, సందర్భంగా విశిష్ట ప్రతిభ కనబరిచినందుకుగాను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా రాజ్ భవన్ లో ప్రతిభా పురస్కారం అందుకొన్నారని, పేదల పెన్నిధి, ప్రతినిత్యం బడుగు బలహీనవర్గాల ప్రజల బాగోగుల గురించి ఆలోచించే మంచి మనసున్న మన ఊరు బిడ్డ శ్రీ జక్కర్తి శ్రీనివాసులు( తహసీల్దార్ )కి ఈ పురస్కారం రావడం వావిళ్లపల్లి ప్రజలందరు హర్షించదగ్గ విషయమని, ఈ మహోన్నతమైన పురస్కారం అందుకోన్న జక్కర్తి శ్రీనివాసులు (తహసీల్దార్)కి ఇవే మా హార్దిక శుభాకాంక్షలని ఆయన అన్నారు.

## 24న మాదిగ సమ్మేళనం - కురుపాటి.సుదర్శన్

**చండూర్ అక్టోబర్ 17 (శాసనసభ న్యూస్) :** ఈనెల 24 తారీఖున మాదిగల సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు మాదిగ జేసీసీ నల్గొండ జిల్లా అధ్యక్షులు కురుపాటి సుదర్శన్ మాదిగ అన్నారు.స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును గౌరవిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు సాక్షాత్తు అసెంబ్లీలో సుప్రీంకోర్టు తీర్పును అనుసరిస్తామని అన్ని రాష్ట్రాలలో కన్నా మన రాష్ట్రంలోనే ముందుగా అమలు చేస్తామని అన్న విషయాన్ని గుర్తు చేస్తూ ఆచరణలో చూపించాలని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 15% రిజర్వేషన్లు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 20%నికి పెరిగాయని అన్నారు.అందుకు అనుగుణంగా రిజర్వేషన్లు పెంచి జనాభా నిష్పత్తి ప్రకారం మాదిగలకు 12 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని అన్నారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జిల్లాల వారీగా వర్గీకరణ చేస్తామని అనటం ఆనంద దాయమని ఆంధ్రప్రదేశ్ ను అనుసరిస్తూ తెలంగాణలో కూడా జిల్లాల వారీగా రిజర్వేషన్లు అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు.అందులో భాగంగానే మాదిగ జేసీసీ మేలుకొలుపు యాత్రలో భాగంగా అన్ని జిల్లాలలో సమావేశాలు నిర్వహించింది. ఇప్పుడు మాదిగల సమ్మేళనాల పేరుతో ప్రతి నియోజకవర్గంలో మాదిగలను చైతన్య పరుస్తూ 12



శాతం రిజర్వేషన్లు కొరకు డాక్టర్ పిడమర్తి రవి నాయకత్వంలో సమావేశాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు,అందులో భాగంగా ఈనెల 24 తారీకు ఉదయం మునుగోడు నియోజకవర్గం, మధ్యాహ్నం దేవరకొండ నియోజకవర్గం,సాయంత్రం నాగార్జునసాగర్ నియోజకవర్గంలో మాదిగల సమ్మేళనాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాదిగ జేసీసీ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్పిడమర్తి రవి హాజరవుతున్నట్లు తెలిపారు.మాదిగలు ఈ సమ్మేళనాలలో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ఇరిగి గురునాథం,దండు పరుశురాం,తలారి పరమేష్, లక్ష్మణ్, చిరంజీవి,చంద్ర స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా పట్టా చేసుకున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### - ఎమ్మార్వో కు వినతి పత్రం అందజేసిన వింజమూరు గ్రామస్తులు

**చింతపల్లి, అక్టోబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండలం వింజమూరు, రెవిన్యూ పరిధిలో గల సర్వేనెంబర్ 24 ఇనాం భూమి లో 2ఎకరాల 18గుంటల భూమి అక్రమ పట్టాలు చేసుకున్నారని గురువారం తహసిల్దార్ కు గ్రామస్తులు వినతిపత్రం అందజేసారు. గతంలో ప్రభుత్వం ఓ ఆర్ సి ల తోటి సర్వేనెంబర్ 24లో పట్టాలు ఇచ్చినట్టు తెలిపారు. అందులో ఉన్న బాగాస్తులు మొత్తం ఓ ఆర్ సి తీసుకున్న వారిలో కొంతమంది అమెండ్మెంట్ పెట్టుకొని ఆన్లైన్ రికార్డులో ఉన్నారు. మరి కొంతమంది రైతులు ఓ ఆర్ సి తీసుకున్న తర్వాత తెలిసి తెలియక ధరణి ఆన్లైన్ లో అమెండ్మెంట్ రాయించుకోలేక నేటికీ ధరణి ఆన్లైన్ లో లేకుండా ఉన్నారని తెలిపారు. అట్టి భూమిపై కాస్తు కబ్జా వ్యవసాయం మాత్రం ఎవరి భూములు వారే చేసుకుంటున్నారు. ఓ ఆర్ సి లు తీసుకున్నవారు కొంత మంది చనిపోగా, వారి స్థానంలో వారి కుమారులు ఉన్నారు, వారికి ఈ మధ్యకాలంలో ఓవర్సీలను తమరి పేరు మీద మార్చుకొనుటకు ధరణి ఆప్షన్ లేక మార్చుకోలేదని తెలిపారు. ఈ సమస్యను ఇదే అదునుగా చూసుకుని వింజమూరు గ్రామస్తులు (పాలివారు) కొందరు అధికారుల అండదండలతో తప్పుడు రికార్డులు సృష్టించి లేనిది ఉన్నట్టుగా రాయించుకుని భాగస్తులకు



రావలసినటువంటి భూమిని మొత్తము వారి మీదికి ధరణిలో మిస్సింగ్ ద్వారా రెండు ఎకరాల 2:18 గుంటలు మార్చుకున్నారని ఇట్టి విషయంపై పూర్తి దస్త్రాలను పరిశీలించి న్యాయం చేయాలని వినతిపత్రం లో కోరారు.ఈ కార్యక్రమంలో ఆరెకంటి జంగయ్య, ఆరెకంటి విజయకుమార్, ఆరెకంటి వెంకటయ్య, ఆరెకంటి రాములు, ఆరెకంటి యాదయ్య ఆరెకంటి అంజి, ఆరెకంటి ముత్తయ్య, ఏర్పుల రాజు, ఆరెకంటి రాములు,, ఆరెకంటి భాగ్యమ్మ , ఆరెకంటి నరసింహ,యుగంధర్, ఆరెకంటి కృష్ణ, ఆరెకంటి చంద్రమ్మ, ఆరెకంటి కోటేష్, ఆరెకంటి గిరిబాబు, శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## చీకటి మామిడి గ్రామం లో పార్టీ బలోపేతానికి సభ్యత్వం నమోదు-మాదగోని నరేందర్ గౌడ్





**చండూర్ అక్టోబర్ 17 (శాసనసభ న్యూస్) :** మునుగోడు మండలంలోని చీకటి మామిడి గ్రామంలో బిజెపి సభ్యత్వం నమోదు కార్యక్రమం శక్తి కేంద్రం ఇన్చార్జి బిజెపి సీనియర్ నాయకులు కంభంపాటి నర్సింహ్మ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్ హాజరుకావడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు కర్నాటి లింగయ్య,బూత్ కమిటీ అధ్యక్షులు అనంత నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఐ రావెళ్ల సాయి శ్రీ కి ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అభినందనలు.

**హైదరాబాద్, శాసన సభ :** సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని గోపిరెడ్డి నగర్ లో నివాసం ఉంటున్న రావెళ్ల కృష్ణారావు కుమార్తె అమెరికాలో సాఫ్ట్వేర్ ఇంజనీరింగ్ పూర్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బతుకమ్మ దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని, అభిమానంతో అమెరికా నుండి దసరాకు తిరిగి ఇండియా వచ్చారు. దసరా బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొని, సందడి చేశారు. మరల అమెరికా వెళుతున్న సందర్భంగా కోదాడ ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి కలిసి అభినందించారు.సాఫ్ట్వేర్ రంగంలో రాణించి కోదాడ పట్టణానికి పేరు తేవాలని ఎమ్మెల్యే పద్మావతి ఉత్తమ్ అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలో కాంగ్రెస్ నాయకులు రావెళ్ల కృష్ణ నివాసంలో ఆమె మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబుతో కలిసి రాయల సాయిశ్రీ కి అభినందనలు తెలుపుతూ మాట్లాడారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించి గుర్తింపు పొందాలన్నారు. ఈ సందర్భంగా సాయి శ్రీ మాట్లాడుతూ, దసరా సందర్భంగా అమెరికా నుండి



జన్మభూమి కోదాడకు వచ్చినట్లు చెప్పారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు అమెరికాలో కూడా ఘనంగా పాటిస్తున్నట్లు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేమూరి విద్యా సాగర్ రావు,సుంకర నాగయ్య,లైటింగ్ ప్రసాద్ ,తదితరులున్నారు

## వివాహ వేడుకలో పాల్గొన్ని వధువరులను ఆశీర్వాదించిన చండూర్ మున్సిపాల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న



**చండూర్ అక్టోబర్ 17(శాసనసభన్యూస్) :** గురువారం రోజు చండూర్ మండలం చొప్పరి వారి గూడెం కి చెందిన చొప్పరి నగేష్ యాదవ్ వివాహ వేడుకలో పాల్గొని వధువరులను ఆశీర్వదించిన చండూర్ మున్సిపల్ చైర్ పర్సన్ తోకల చంద్రకళ వెంకన్నతో చొప్పరి వారి గూడెం మాజీ సర్పంచ్ వెంకన్న, పన్నాల లింగయ్య, చొప్పరి నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో చేరిన డీఎస్సీ 2024 ఉపాధ్యాయులు

**నల్గొండ టౌన్ అక్టోబర్ 17(శాసనసభన్యూస్) :** తిప్పర్తి మండల కేంద్రము నందు గల ఎం ఆర్ సి లో ఇటీవల డీఎస్సీ 2024 ద్వారా నియామకం పొందిన నూతన ఉపాధ్యాయులు మండలంలోని వారికి కేటాయించబడిన పాఠశాలల్లో మండల విద్యాధికారి నరసింహ నాయక్ ద్వారా నియామక పత్రాలు పొంది విధులలో చేరడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల అధ్యక్షుడు నామి రెడ్డి మహేందర్ రెడ్డి ప్రధాన కార్యదర్శి గుర్రం రవి , అసోసియేట్ అధ్యక్షుడు చుట్టుప్రాలు సదానందం,మరియు మండల అసోసియేట్ అధ్యక్షుడు కంచర్ల తిరుమల్ రెడ్డి మరియు సి ఆర్ పి కొండయ్య , పుష్ప లత పాల్గొన్నారు.నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులు జడ్.పి.హెచ్.ఎస్ తిప్పర్తి స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ టీచర్ గా, పి లింగస్వామి, జడ్.పి.హెచ్.ఎస్ బాలికలు ఫిజికల్ డైరెక్టర్ గా శ్రీనివాస్, కే రమ్య ఎంపీపీ ఎస్ రామలింగాలగూడెం, పీ నీలవేణి ఎంపీపీ ఎస్ రామలింగాలగూడెం, జై మహేష్ ఎంపీపీ ఎస్ మర్రిగూడెం, పి హేమలత ఎంపీపీ ఎస్ యాపాల గూడెం, పి పి ఎస్ దుప్పనపల్లి ,నవీన్ ఎంపీపీ ఎస్ ఆర్ గూడెం, ఎంపీపీ ఎస్ తిప్పలమ్మ గూడెం ఉన్నారు.



# జరగబోయే గ్రూప్-1 మెయిన్స్ పరీక్ష నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్






**రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్, అక్టోబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** గ్రూప్ – I మెయిన్స్ పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా అధికారులందరు పని చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి సంబంధిత అధికారులకు సూచించారు. గురువారం సచివాలయం నుండి ఈనెల 21వ తేదీ నుండి నిర్వహించే గ్రూప్- I మెయిన్స్ పరీక్ష సంబంధించి చేపట్టాల్సిన విధి విధానాలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్, పోలీస్ కమిషనర్లు, హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీసు నోడల్ అధికారులు, ఇతర సంబంధిత శాఖల అధికారులతో వీడియో గురువారం నాడు కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్ మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు నిర్వహించే గ్రూప్– I మెయిన్స్ పరీక్షకు సంబంధించి నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా, జాగ్రత్తగా పరీక్ష నిర్వహించాలన్నారు. గ్రూప్– I మెయిన్స్ పరీక్ష నిర్వహణకు హైదరాబాద్, రంగారెడ్డి మరియు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాల్లో మొత్తం (46) కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 21/10/2024 నుండి 27/10/2024 వరకు మధ్యాహ్నం 2.00 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు జరుగుతాయని అన్నారు. పరీక్ష కేంద్రానికి అభ్యర్థులను మధ్యాహ్నం 12.30 గంటల నుండి 1.30 గంటల వరకు అనుమతించడం జరుగుతుందని, తరువాత వచ్చే వారిని అనుమతించరాదని తెలిపారు. హాల్ టికెట్లు తేది 14.10.2024 నుండి అందుబాటులో ఉంచబడ్డాయని, పరీక్ష కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లను మూసి వేసేలా చర్యలు తీసుకోవాలని, సకాలంలో అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని తెలిపారు. పరీక్ష రాసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్తు, టాయిలెట్స్, త్రాగునీరు ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. రూట్ ఆఫీసర్లు, రీజనల్ కోఆర్డినేటర్స్, చీఫ్ సూపరింటెండెంట్స్, ఫ్లయింగ్ స్క్వాడ్స్, సిట్టింగ్ స్క్వాడ్స్, ఐడెంటిఫికేషన్ అధికారులు, లైజన్ అధికారులు పరీక్ష నిర్వహణలో తమకు కేటాయించిన విధులు పూర్తి బాధ్యతతో నిర్వహించాలన్నారు. పరీక్ష విధులు నిర్వహించే అధికారులు సమన్వయతో పని చేయాలని, ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రూట్ అధికారులు, శాఖ అధికారులు, ఐడెంటిఫికేషన్ అధికారులు, చీఫ్ సూపరింటెండెంట్లు, ఇన్విజిలేటర్లు, పోలీస్ నోడల్ అధికారులు తమ విధులను ఏ విధంగా నిర్వహించాలని పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో సచివాలయం నుండి పాల్గొన్న రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక మాట్లాడుతూ జిల్లాలో గ్రూప్– I మెయిన్స్ పరీక్ష 11 పరీక్షా కేంద్రాలలో 8 వేల ఎనిమిది మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. గ్రూప్– I మెయిన్స్ పరీక్షల్లో విధులు నిర్వహించే సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి వారు విధులు సక్రమంగా నిర్వహించేలా వివరించడం జరుగుతుందని తెలిపారు. తమరు సూచనలను మేరకు పరీక్ష నిర్వహణలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ కృష్ణారెడ్డి, మైనార్టీ వెల్ఫేర్ అధికారి నవీన్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, పోలీస్ అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్, ఐడి కార్డులు అందజేత







**ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** ఇబ్రహీంపట్నం మండలం వెలిమినేడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం నాడు జరిగిన కార్యక్రమంలో మంకాల శేఖర్ రెడ్డి, బజార్ బిక్షపతి, కొట్టంలో శ్రీశైలం విద్యార్థులకు సహాయ సహకారాలు అందించారు. ఎన్ ఎం ఎంఎస్ చదువుతున్న విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేసిన మంకాల శేఖర్ రెడ్డి, విద్యార్థులకు ఐడి కార్డ్స్ అందజేసిన పాఠశాల ఉపాధ్యాయులు శ్రీమతి సూదిని అరుణ, బజార్ బిక్షపతి అదే విధంగా పాఠశాలకు 15 చైర్స్ గొట్టంలో శ్రీశైలం అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థుల అందరి పక్షాన ధన్యవాదాలు తెలియజేసిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరోజు సుధాకర్. ఈ సందర్భంగా మంకాల శేఖర్ రెడ్డి మాట్లాడుతూ దాతల సహకారం ఎల్లప్పుడూ వెలిమినేడు పాఠశాలకు ఉంటుందని, పాఠశాల విద్యార్థులు బాగాచదివి ఉన్నత శిఖరాలు అధిరోహించి, ఉన్న ఊరు, కన్న తల్లిదండ్రులకు దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. విద్యార్థులకు వారికి కావాల్సిన సహాయ సహకారాలు తాము అందించడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉన్నామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు అరుణ శ్రీ, వెంకటయ్య, రాజేందర్, సుజాత, వరలక్ష్మి, బాలశౌరి, శ్రీలత, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ గోకులంలో ప్రసవ వేదనతో బాధపడుతున్న గేదెకు వైద్యం

### - గేదె,దూడను రక్షించిన వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి షేక్ మదార్





**చింతపల్లి, అక్టోబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి సన్నిధి శ్రీకృష్ణ గోకులంలో గురువారం నాడు మేలుజాతి ముర్ర గేదె ప్రసవ వేదనతో బాధపడుతుండగా ఆలయ కమిటీవారు పశు వైద్యశాలకు సమాచారం అందించగా హుటాహుటిన వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి షేక్ మదార్ వెళ్లి ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతున్న గేదెకు వైద్యం చేసి సురక్షితంగా గేదెను, దూడను రక్షించారు. సకాలంలో వైద్యం అందించినందుకు గాను సాయి సన్నిధి ఆలయ ట్రస్ట్ చైర్మన్ మంచి కంటి ధనుంజయ, కొమిరిశెట్టి వెంకటయ్య, ఊరె కృష్ణయ్య, కుంభం పుల్లారెడ్డి, తడకమళ్ళ శ్రీను తదితరులు ఆవు దూడను రక్షించిన వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి షేక్ మదార్ ను అభినందించారు. మీ సేవలు ఇలాగే మా శ్రీకృష్ణ గోకులానికి ఎల్లప్పుడూ ఉండాలని కోరారు. ముర్ర జాతి గేదె ప్రసవించిన దూడ సురక్షితంగా ఉన్నాయని వెటర్నరీ లైవ్ స్టాక్ అధికారి షేక్ మదార్ తెలిపారు. శ్రీకృష్ణ గోకులంలో ఆవులు, గేదెలను సకాలంలో దాన, మేత పెట్టి, గాలి నీరు వెలుతురు ఉండేలా షెడ్లు ఏర్పాటు ఎప్పటికప్పుడు శుభ్రపరచి గోవులను ఆరోగ్యంగా సంరక్షిస్తున్నారని మదార్ తెలిపారు.

# బిజెపి మండల గిరిజన మోర్చ అధ్యక్షుడిగా రమావత్ యుగేందర్ నాయక్




**చింతపల్లి, అక్టోబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** భారతీయ జనతా పార్టీ చింతపల్లి మండల గిరిజన మోర్చా అధ్యక్షునిగా రమావత్ యుగంధర్ నాయక్ ను నియమించారు. చింతపల్లి మండలం దేన్యతండాకు చెందిన రమావత్ యుగేందర్ నాయక్ కు గురువారం నాడు నియామక పత్రాన్ని అందించిన మండల పార్టీ అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్. ఈ సందర్భంగా రామావత్ యుగేందర్ నాయక్ మాట్లాడుతూ పార్టీ అధిష్టానం నాకు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పార్టీ బలోపేతానికి నా సహాయశక్తుల కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ జహంగీర్, బిజెపి మండల ఉపాధ్యక్షులు కుందేళ్ళ చెన్నకేశవ, బీజేవైఎం ప్రధాన కార్యదర్శి గజ్జె అభినవ్ గౌడ్, పున్న భీమేశ్, రామావత్ మధు ఉన్నారు.

# గుర్తుతెలియని మహిళ మృతదేహం లభ్యం





**ఆదిభట్ల,అక్టోబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** 17వ తేదీ (గురువారం) ఉదయం ఏడు గంటలకు సమయంలో పొదల మాటున మృతదేహం ఉందని స్థానికులు ఆదిభట్ల పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు, క్లూస్ టీంతో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ఆదిభట్ల సీఐ రాఘవేందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పార్వతీపురం, నాదర్గుల్, దుర్గామాత ఆలయం వెనుక ప్యారం ఆశ్రమం సమీపంలో, గుర్తు తెలియని స్త్రీ మృతదేహం లభ్యమైందన్నారు. మరణించిన మహిళ వయస్సు సుమారు 55 ఏళ్లు యాచకు రాలిగా కనిపిస్తుందని,పింక్ కలర్ చీర, ఎల్లో కలర్ జాకెట్టు, ధరించి ఉందన్నారు. లోకల్ ఎంక్వయిరీలో నాదర్‌గుల్, టాటా ఏరోస్పేస్ పరిసర ప్రాంతాలలో, 10 రోజుల క్రితంనుండి తిరుగుతుందని ఆమె మానసికంగా అరోగ్యరిస్థితి బాగాలేదని తెలిసిందన్నారు. 5 రోజుల క్రింద స్థానిక ఆశ్రమ ఇంచార్జి గోపీ నాయక్, మరో వ్యక్తి ప్రవీణ్ ఆహారాన్ని అందిస్తే మానసిక స్థితి బాగా లేక ఆమె తిరస్కరించిందని,వారు పోలీసులకు తెలిపారు. గురువారం ఉదయం సంఘటన స్థలాన్ని పరిశీలించిన సిఐ, పోలీసులు, క్లూస్ టీం పంచనామ నిర్వహించి గుర్తుతెలియని మహిళ మృతదేహాన్ని ఏరియా ఆసుపత్రి మార్చురీకి తరలించామన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ రాఘవేందర్ రెడ్డి తెలిపారు.

# తహసీల్దారు కార్యాలయంలో వాల్మీకి జయంతి

**చింతపల్లి, అక్టోబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** చింతపల్లి మండల తహసీల్దారు కార్యాలయంలో గురువారం నాడు వాల్మీకి జయంతిని పురస్కరించుకొని చింతపల్లి తహసిల్దార్ రమాకాంత్ శర్మ వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచం ఉన్నంత వరకు రామాయణం, వాల్మీకి చరిత్ర ఉంటుందని, ఇతిహాసాల్లో మొదటిది రామాయణం, అలాంటి రామాయణాన్ని రచించింది ఒక బోయ కులానికి చెందిన చోరుడు అయిన వాల్మీకి అని, ఆయన రచన ద్వారా మహాత్ముడు అయ్యాడని తెలిపారు. ఇతిహాసాలోని సారాంశాలను ఈ తరం పిల్లలకు అర్థమయ్యే విధంగా చెప్పాలని, ఇలాంటి గొప్ప వారి చరిత్రల గురించి తెలుసుకోవడం నేటి తరానికి చాలా అవసరమని అన్నారు. హిందూ సాంప్రదాయంలో వాల్మీకి మహర్షి గొప్ప కవి అని ఋషులలో ఒకరిగా గౌరవించబడ్డ



మహెూన్నత వ్యక్తి అని చింతపల్లి తహసిల్దార్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఆర్ఐ సునీత, శ్రీనివాస్ రెడ్డి, తీదేడు మాజీ సర్పంచ్ దాసరి శ్రీనివాస్ యాదవ్, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# భూమిలో ప్రవేశించి నష్టపరిచినందుకు నిందితు లకు జరిమాన రెండునెల జైలు శిక్ష

**యాచారం గ్రీన్ ఫార్మాసిటీ, అక్టోబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** వ్యవసాయ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి నష్టపరిచినందుకుగాను ఇద్దరు నేరస్తులకు ఇబ్రహీంపట్నం అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్ట్ జడ్జి శ్రీమతి హింబిందు శిక్ష,జరిమాన ఖరారు చేశారు.హైదరాబాద్ గ్రీన్ ఫార్మాసిటీ పోలీస్ స్టేషన్ కి సంబందించిన క్రైమ్ కేసులో నేరస్తులు అయిన ఇరుగదిండ్ల పెద్ద ఎల్లయ్య తండ్రి లింగయ్య ఇరుగదిండ్ల సత్తయ్య తండ్రి లింగయ్య. గ్రామం మీరాన్ పేట్ మండలం కందుకూరు రంగారెడ్డి జిల్ల. నేరం రుజువైనందున నేరస్తులకు ఒక్కొక్కరికి Rs-2500/- రూపాయల జరిమాన, 2-నెలల జైలు శిక్షను విధించారు. ఈ కేసుకు పి.పి శ్రీమతి అరుణ, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ గా జి.ప్రభాకర్, సబ్-ఇంస్పెక్ట్ ఆఫ్ పోలీస్, కోర్టు కానిస్టేబుల్ పి.సిశేఖర్ వ్యవహరించినారు.

# మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు.




**తుర్కయంజాల్, శాసన సభ :** తుర్కయంజాల్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. హిందూ సాంప్రదాయంలో వాల్మీకి మహర్షి గొప్ప కవి అని ఋషులలో ఒకరిగా గౌరవించబడ్డ మహెూన్నత వ్యక్తి అని కమిషనర్ కె.అమరేందర్ రెడ్డి కొనియాడారు. మేనేజర్ శ్రీధర్ రెడ్డి, ఆర్. ఓ శ్రీనివాస్, శానిటేషన్ ఇన్ సెక్టార్ ప్రవీణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ మల్లిక,సుజాత కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ వల్లే అద్దె బకాయిలు: మంత్రి పొన్నం

**హైదరాబాద్,శాసనసభ ప్రతినిధి :** గత బీఆర్ఎస్ ప్రభుత్వ ఆర్థిక క్రమశిక్షణారాహిత్యం వల్లే గురుకులాల అద్దె బకాయిలు పెరిగిపోయాయని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆరోపించారు.సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో గురువారం ఎంపీ సురేశ్‌కుమార్ షెట్కార్ ఏర్పాటు చేసిన పార్టీ కార్యాలయాన్ని మంత్రి ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థుల చదువులకు ఆటంకం కలిగించేలా భవన యాజమాన్యాలు వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రాష్ట్రంలో కొన్ని గురుకుల భవనాలకు 30- 40 నెలల అద్దెలు పెండింగ్‌లో ఉన్నాయని, పెండింగ్ అద్దెలను చెల్లించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కోసం కళాశాల యాజమాన్యాలు ఆందోళనకు దిగడాన్ని మంత్రి తప్పుపట్టారు. విద్యార్థులు నష్టపోయే విధంగా వ్యవహరిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల



సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ నేరవేరుస్తుందని పేర్కొన్నారు.

# ఆటోను ఢీకొట్టిన కారు

## - పలువురికి తీవ్ర గాయాలు లిమ్స్ హాస్పిటల్ కు తరలింపు

**యాచారం, అక్టోబర్ 17 శాసనసభ న్యూస్ ప్రతినిధి :** 16 వ తేదీ (బుధవారం) రాత్రి 9.00 గంటల సమయంలో కారు ఆటోను ఢీ కొట్టిన సంఘటన యాచారం మండల పరిధిలో చోటుచేసుకుంది. నల్గొండ జిల్లా చందంపేట మండలం మురుపు నూతల గ్రామానికి చెందిన గొడుగు తిరుపతయ్య తండ్రి కీ.శే యల్లయ్య 40 వృత్తి ఆటోడ్రైవర్ తన యొక్క నెంబర్ గల AP-28-TC-2305 ఆటో లో తన బంధువులతో కలిసి తన గ్రామం నుండి హైదరాబాద్ వెళ్తుండగా మార్గ మద్యలో గున్ గల్ క్రీడా మైదానం వద్దకు చేరుకోగానే వెనుక నుండి వచ్చిన TS-07-GF-8300 నెంబర్ గల కారు డ్రైవర్ అతి వేగంగా, అజాగ్రత్తగా వచ్చి ఆటోను వెనుకనుండి ఢీ కొట్టగా ఆటో ఫల్టీ కొట్టడం జరిగింది. ఆటో నడుపుచున్న తిరుపతయ్యకు ఆటోలో ఉన్న నక్క వెంకటమ్మ, బర్రి విష్ణు, మెండె చంద్రకళ, గెనబోయిన సరిత లకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ఇబ్రహీంపట్నంలోని లిమ్స్ హాస్పిటల్ కు తరలించినారు. ఈ విషయంపై యాచారం పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి, ధర్యాప్తు చేస్తున్నామని సిఐ శంకర్ కుమార్ తెలిపారు.